# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 13-03-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 23 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### చిత్తూరులో కలకలం రేపిన కాల్పులు

చిత్తూరులోని గాంధీ రోడ్డులో కాల్పులు కలకలం రేపాయి. లక్ష్మీ సినిమా హాల్ సమీపంలోని పుష్ప కిట్ వరల్డ్ షాపింగ్ మాల్ యజమాని ఇంట్లోకి అర్ధరాత్రి ప్రవేశించిన దుండగులు వారిని బెదిరించేందుకు గాల్లోకి కాల్పులు జరిపారు. అయితే యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని నలుగురు..

### చంద్రబాబునాయుడుకు కొండా సురేఖ లేఖ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖల అమలు అంశంపై ఆమె ఈ లేఖ రాశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖల అమలుపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోరారు.



## తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారు

- నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12,(నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు.గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు



# రైతు, యువత, మహిళ సాధికారతే మా ప్రభుత్వ లక్ష్యం..

## అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

- రైతులకు తమ ప్రభుత్వం వెన్నంటి ఉంటుంది

**మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించాం**

- 25 వేల కోట్లు ఋణ మాఫీ చేశాం
- 'అభివృద్ధి,ప్రగతి వైపు అడుగులు పడుతున్నాయి
- రాష్ట్ర అభివృద్దే మా ప్రభుత్వ ధ్యేయం
- మా ప్రభుత్వ చిత్తశుద్ధికి పరిపాలనే నిదర్శనం
- వెనుకబడిన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పన
- గవర్నర్ జిష్ణువేద్ వర్మ

2

**రైతు, యువత, మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వెనుకబడిన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందని అసెంబ్లీలో ప్రకటించారు.**

హైదరాబాద్,మార్చి12,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉమ్మడి సభలను ఉద్దేశించి ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగానికి ముందు ఆయనతో అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సభలో ప్రసంగించారు. అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రైతులకు తమ ప్రభుత్వం వెన్నంటి ఉంటుంది అని గవర్నర్ జిష్ణువేద్ వర్మ తెలిపారు.

## ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవం..



- మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన
- అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం

మార్చి12,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## నేటి నుండి ఆన్‌లైన్లో నవమి టికెట్లు

- ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం
- కల్యాణానికి ఉభయదాతల టికెట్లు రూ.7,500, సెక్టార్ల టికెట్లు
- ఉత్సవాలకు రాలేని భక్తుల గోత్రనామాలతో కల్యాణం
- తానీషా కల్యాణ మండపంలో ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి టికెట్లు



2

## చీకటి రోజులనే మళ్లీ తీసుకువచ్చారు...

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలపై విద్యార్థుల నిరసన
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందన్న జగన్
- నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని విమర్శలు
- ప్రజల పక్షాన వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ
- వైసీపీ అధినేత జగన్

2



## గవర్నర్ పచ్చి అబద్ధాలు చెప్పించారు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటట్, మాజీ మంత్రి కేటీఆర్**




- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరిస్తున్నట్లుగా గవర్నర్ ప్రసంగా సాగిందని విమర్శ
- గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేత ప్రెస్ మీట్‌లా ఉందని ఎద్దేవా
- గవర్నర్ చేత అబద్దాలు చెప్పించారన్న కేటీఆర్

హైదరాబాద్,మార్చి12,(నిజం చెపుతాం) తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు. 420 హామీల్లో ఒక్క హామీ నెరవేర్చకుండా లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గవర్నర్ మందలిస్తారని భావించామని, కానీ గాంధీ భవన్‌లో కార్యకర్తలా ప్రసంగించారని ఆయన విమర్శించారు. ఒక్క కొత్త ప్రాజెక్టుకు ఇటుక కూడా ఈ ప్రభుత్వం పెట్టలేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. దావోస్ ద్వారా లక్షా డెబ్బై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని డబ్బా కొట్టారని, కానీ తాము తీసుకొచ్చిన కంపెనీలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని అన్నారు.రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని ఆరోపించారు. ఈ ప్రసంగంతో గవర్నర్ స్థాయిని తగ్గించారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో రైతులకు భరోసా ఇచ్చే ఒక్క మాట కూడా లేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు సాంత్వన, భరోసా ఇచ్చే మాట రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు.సాగునీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యలపై గవర్నర్ ప్రసంగంలో ఊసు లేదన్నారు.

## ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కోవాలి..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు. తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ పై సీఎం అసహనం వ్యక్తం చేశారు.

# రైతు, యువత, మహిళ సాధికారతే మా ప్రభుత్వ లక్ష్యం

**- రూ.25వేల కోట్లు రుణమాఫీ చేశాం..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 వేల కోట్లు ఋణ మాఫీ చేశాం అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అసెంబ్లీలోని తన ప్రసంగంలో వెల్లడించారు. 'అభివృద్ధి,ప్రగతి వైపు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించాం. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి పరిపాలనే నిదర్శనం. యంగ్ ఇండియా,స్కిల్ యూనివర్సిటీ తో యువతలో నైపుణ్యం పెంచుతున్నాం'అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు.'ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. రైతు కూలీలకు సైతం దన్నుగా నిలుస్తున్నాం'అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. 'తెలంగాణ ఇప్పటికే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపాంతరం చెందుతుంది. మహిళ శక్తి ని గుర్తించిన ప్రభుత్వం వారికి చేయూతను అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తుంది. అలాగే యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నైపుణ్యత పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీ సహా పలు సంస్థలను ఏర్పాటు చేసింది. వైద్య,విద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది' అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.

**హైదరాబాద్‌ను ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాం..**

దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది అని ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. హైదరాబాద్‌ను ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాం. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. కొత్తగా 163 సేవలను ఆరోగ్యశ్రీ లోకి తీసుకుని వచ్చాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఆరోగ్యశ్రీ పరిధి 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించబోతున్నాం. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకున్నాం. జయ జయ హే తెలంగాణా గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు రూ. 12000 ఇస్తున్నాం'అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన ప్రసంగంలో వెల్లడించారు.

**మహాలక్ష్మి పథకం గేమ్ చేంజర్..**

తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వాటాల కోసం కృష్ణ ట్రిబ్యునల్ ముందు వాదనను వినిపించాం అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. 'మహాలక్ష్మి పథకం గేమ్ చేంజర్. ఉచిత బస్ పథకం కోసం రూ. 5005.95 కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా కింద రూ. 12 వేలు సాయం. రైతులకు బోనస్ కోసం ఇప్పటి వరకు రూ. 1206 కోట్లు ఖర్చు చేశాం'అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు.

# ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం, మహా పట్టాభి షేకం ఉత్సవాలకు బుధవారం నుంచి ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంటాయని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. కల్యాణానికి ఉభయదాతల టికెట్లు రూ. 7,500, సెక్టార్ల టికెట్లు రూ. 2,500, రూ. 2,000, రూ. 1,000, రూ. 300, రూ. 150, పట్టాభిషేక మహోత్సవానికి రూ. 1,500, రూ. 500, రూ. 100 టికెట్లను ఆన్లైన్లో ఉంచామని వివరించారు. ఉత్సవాలకు రాలేని భక్తుల గోత్రనామాలతో కల్యాణం జరిపించే సేవల కోసం రూ. 5,000, అందుబాటులో
ఫ్ట్రం://ఎఫ్ట్రుసతీఖుసతీఊవఎజూశ్రీవ్.వశ్రీఖుఅస్త్రుఖుఋ.స్త్రశీజ.ఱఅ% 35 ఉన్నాయన్నారు. చేసుకోవచ్చని తెలిపారు. వారు ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటల నుంచి.. ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 6 గంటల వరకు దేవస్థానం సమీపంలోని తానీషా కల్యాణ మండపంలో ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి టికెట్లు పొందాలని సూచించారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



ఆలేరు మార్చి 12 (నిజం చెపుతాం) యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని,భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్యంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 22 న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆలేరు లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ అనుప నవీన్ కుమార్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ ఏ 2047 ఉద్దేశించి యువ కళాకారులు,రచయితలు,ఫోటోగ్రాఫర్‌లు,వక్తలు మరియు సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి, ద్వితీయ,తృతీయ నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు ఉంటాయని తెలిపారు. పెయింటింగ్,వ్యాస రచన,మొబైల్ ఫోటోగ్రఫీ,డిక్లమేషన్(వక్తృత్వ),కల్చరల్ ఫెస్టివల్-గ్రూప్ ఈవెంట్స్,సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్,ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య,కొండ నాయక్,బలా లక్ష్మి, వెంకటేష్,అనూష,పద్మారావు,గోపి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు సెల్:9052798602 సంప్రదించాలని కోరారు.

# మీ గత పాలనలోని చీకటి రోజులనే మళ్లీ తీసుకువచ్చారు..

చంద్రబాబు గారూ పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే మీ కుట్రపై వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా 'యువత పోరు' ద్వారా గళమెత్తిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులపై పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. పలుచోట్ల పోలీసులతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి ఈ సంవత్సర కాలంగా మీ ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై విద్యార్థులు నిలదీశారని వెల్లడించారు. చంద్రబాబు గారూ... నిరుద్యోగులు, విద్యార్థులు మీకు పంపిన తొలి హెచ్చరిక ఇది. పేదరికం వల్ల పెద్ద చదువులకు ఎవ్వరూ దూరం కాకూడదన్న దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం విద్యాదీవెన ద్వారా సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, వసతి దీవెన ద్వారా హాస్టల్, మెస్ ఛార్జీలను నేరుగా వారి తల్లులు, ఆ పిల్లల ఖాతాలకే జమచేస్తూ, అమలు చేసిన ఈ పథకాలను మీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. చంద్రబాబుగారూ... మీ గత పాలనలోని ఆ చీకటి రోజులనే మళ్లీ మీరు తీసుకువచ్చారు. 2024 జనవరి – మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఏప్రిల్‌లో వెరిఫై చేసి, మేలో చెల్లించాల్సి ఉంది. అక్కడ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రతి త్రైమాసికానికి రూ. 700 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 2,800 కోట్లు ఇవ్వాలి. వసతి దీవెన కింద హాస్టల్ ఖర్చులకు మరో రూ. 1,100 కోట్లు ఇవ్వాలి. ప్రతి ఏడాదికి ఈ రెండు పథకాలకు రూ. 3,900 కోట్లు ఖర్చు చేయాలి. కానీ చంద్రబాబుగారూ, మీరిచ్చింది కేవలం రూ. 700 కోట్లు. అదికూడా ఇప్పటికీ పూర్తిగా పిల్లలందరికీ చేరలేదు. దీని అర్థం పేద విద్యార్థుల చదువులు, వారి బాధ్యత విషయంలో మీరు తప్పించుకుంటున్నట్టే కదా? ఆ పిల్లల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నట్టే కదా? చదువుకుంటున్న పిల్లలకు మీరు చేస్తున్న ద్రోహం కాదా? విద్యార్థులను ఇంతగా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు చంద్రబాబుగారూ?అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు లేదా అందాక నెలకు రూ. 3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే ప్రతి ఏటా రూ. 7,200 కోట్లు ఖర్చు చేయాలి. కాని, గత ఏడాది బడ్జెట్లో ఒక్కపైసా కేటాయింపూ లేదు. ఈ ఏడాదికి కూడా ఒక్కపైసా కేటాయించలేదు. ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ. 72 వేల చొప్పున బకాయి పడ్డారు. అలాగే వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తూ, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందనీయకుండా అడ్డుకోవడమే కాదు, పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదికూడా కాకముందే మిమ్మల్ని ప్రశ్నిస్తూ, నిరుద్యోగులు, ఇంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కడం ఎప్పుడైనా చూశారా చంద్రబాబుగారూ? ప్రజల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల సమస్యలపై, వారికోసం చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ 'యువత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలందర్నీ అభినందిస్తున్నాను. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల సహా అన్నివర్గాలకూ పార్టీ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు.

# మోటకొండూరు మండల కేంద్రంలో సికింద్రనగర్ దగ్గరలో ఉన్న పెద్ద వాగు పైన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**- ఆలేరు నుండి వలిగొండ పట్టణానికి మోటకొండూరు మీదుగా డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్ మాటూరి బాలరాజు గౌడ్**




మోటకొండూరు: మార్చి 12(నిజం చెపుతాం)ఆలేరు పట్టణం నుండి మోటకొండూరు మండల కేంద్రం మీదుగా వలిగొండ పట్టణ కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు మోటకొండూరు పట్టణ కేంద్రంలో పార్టీ ఆఫీసులో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కొల్లూరు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయ రాములు సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఈరోజు సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం మండల కేంద్రంలో సికింద్రనగర్ దగ్గర పెద్దవాగు పైన హై లెవెల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. మోటకొండూరు మండలము ఏర్పడి సుమారు9 సంవత్సరాలు దాటిన ఇప్పటికి సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రజలు. వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆలేరు పట్టణ కేంద్రం నుండి కొన్ని గ్రామాలు బాదుర్ పేట, మంతపురి,దిల్వార్పూర్, మోటకొండూరు సికింద్రనగర్ కాటేపల్లి పులిగిల్ల గ్రామాలకు వ్యాపార నిమిత్తం రైతులు ప్రజలు వెళ్తుంటారని అనేకమంది ప్రమాద బారిన పడి చనిపోయారని కాళ్లు చేతులు విరిగాయని డబల్ రోడ్డు వేయడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని అన్నారు ఇన్ని గ్రామాలకు కూడలిగా ఉన్న ఈ మండల కేంద్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వర్షాకాలం వస్తే మోట కొండూరు పట్టణానికి రావలసిన అన్ని రహదారులలో అండర్ పాస్ బ్రిడ్జిలు ఉండడం వల్ల వరద నీటి ప్రవాహానికి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల ఆలేరు నుండి మోటకొండూరుకు వస్తున్న క్రమంలో బహదూర్ పేట మధ్యన రెండు బ్రిడ్జిలు వంగపల్లి నుండి మోటకొండూరు మధ్యన రెండు బ్రిడ్జిలకు నిధులు కేటాయించి హై లెవెల్ బిడ్జిలుగా మారుస్తూ..ఆలేరు నుండి వలిగొండ పట్టణానికి మోటకొండూరు మీదుగా డబుల్ రోడ్డు నిర్మాణం కు నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలని మోటకొండూరు మండల ప్రజల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించాలని. మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించి నూతన భవనం నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డే బోయిన మహేందర్,మండల కమిటీ సభ్యులు కొల్లూరి రమేష్,చెరుకు అనిల్, వంగపల్లి సాయిలు, దూడల శ్రీనివాస్, సిహెచ్. రోమన్, మొగిలిపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# కంకర తేలి.. గుంతలు పడి..

**-దశాబ్ద కాలంగా గడుస్తున్న రెన్యువల్ కు నోచుకోలే**

**-అధ్వానంగా సాధువెల్లి, రఘునాథపురం బీటి రోడ్డు**

యాదగిరిగుట్ట, మార్చి12(నిజంచెపుతాం) గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బీటీ రోడ్లు కంకర తేలి, గుంతల మయంగా అధ్వానంగా తయారయ్యాయి. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి నుంచి రాజపేట మండలం రఘునాథపురం వెళ్లే గ్రామీణ రహదారి దశాబ్ద కాలం క్రితం వేశారు. కానీ ఇప్పటివరకు రెన్యువల్ కు నోచుకోలేదు, ఈ రోడ్డు మార్గాన యాదగిరిగుట్ట, ఆలేరు,రాజాపేట ప్రాంతాలకు ప్రజలు నిత్యం ప్రయాణాలు సాగిస్తారు. గతంలో ఈ రోడ్డుపై అనేకమంది వాహనదారులు ప్రమాదల భారీ పడి జేబులు గుల్ల చేసుకున్నారు. రఘునాథపురం గ్రామానికి అనేక మంది రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా 6 నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులు నిత్యం ఈ రోడ్డు ద్వారానే ప్రయాణించాలి. విద్యార్థులు కూడా తరచూ ప్రమాదాల బారిన పడడంపై. వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు



కోరుతున్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి అక్షాంష్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 12(నిజం చెపుతాం) %చీ%రాచకొండ కమిషనరేట్ యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా పదవి బాధ్యతలను చేపట్టిన శ్రీ అక్షాంష్ యాదవ్ (ఐపీఎస్)ను గురువారం రోజు జిల్లా కార్యాలయంలో తెలంగాణా జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా పసి యోద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు శేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధమవ్వాలి

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుచ్చిరెడ్డి.**



డిండి, మార్చి 12, (నిజం చెపుతాం)రాబోయే స్థానిక సంస్థలైనటువంటి సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మండలంలోని గ్రామాల్లో, సిపిఐ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవ్వాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము బుచ్చిరెడ్డి అన్నారు. డిండి మండలంలోని రహమంతాపూర్ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో తూము బుచ్చిరెడ్డి ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్ మాట్లాడుతూ రామంతపూర్ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. సమావేశానికి శాఖ కార్యదర్శి సోమిరెడ్డి సీనయ్య, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన గ్రామ శాఖని ఎన్నుకున్నారు.శాఖా కార్యదర్శిగా సోమిరెడ్డి శివ, సహాయ కార్యదర్శులుగా తోటపల్లి బాలస్వామి, ఎలిమినేటి నాగరాజులు తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

# నిత్యాన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం



యాదగిరిగుట్ట,మార్చి12 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులకు నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ పథకానికి. బుధవారం హైదరాబాద్( బంజారాహిల్స్) కు చెందిన కర్నాటి రమేష్, దేవి దంపతులు రూ. 5 లక్షల చెక్కును ఈవో భాస్కరరావుకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతను సన్మానించి, స్వామివారి ప్రసాదం అందజేశారు.

# నెరటోని గూడెంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు



మునుగోడు మార్చి 12 (నిజం న్యూస్): మునుగోడు మండలం నేరటోని గూడెం లోని ప్రాథమిక పాఠశాల లో స్వాపరీపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో టీచర్లుగా ఆఫీసర్స్ గా విధులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలివెల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కే శ్రీలత, ఉమ్మడి జిల్లా పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు బిక్షం గౌడు, పి ఆర్ టి యు మునుగోడు అధ్యక్షులు యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు జి మోహన్ రావు, పాఠశాల హెచ్ఎం ఎస్ మల్లయ్య, విద్య వాలంటర్ మహేష్ తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు దాతలు చుట్టు పాఠశాలకు ఫెన్సింగ్ చేయించినందుకు మరో బాట చేయించినందుకు వేంపల్ల పరమేష్, వెంపల్ల భీమయ్య 20వేల రూపాయలు పాఠశాలకు చుట్టు ఫెన్సింగ్ వేయించినందుకు, ఎంపల్ల శంకర్ 10000 పాఠశాలకు మట్టి కొట్టినందుకు, కోక శ్రీలత వేణు కాంట్రాక్టర్ 5000 రూపాయలు బాట చేయించినందుకు, స్కూలుకు సాయం చేసినందుకు వీరందరికీ కృతజ్ఞతలు...

# ప్రగ్న్య లాలిత్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




డిండి (గుండ్లపల్లి) మార్చి 12 (నిజం చెపుతాం) ప్రగ్న్య లాలిత్య హాస్పిటల్ వనస్థలిపురం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం దిండి మండల కేంద్రంలోని లక్ష్య మోడల్ స్కూల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా 300 మంది కి పైగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు (మెడిసిన్) రాసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల స్పెషలిస్ట్ డా "-,అన్వేష్, సంతోష్ చారి, జనరల్ మేనేజర్ కొండ్రోజు శ్రీనివాస చారి, డిండి మార్కెటింగ్ మేనేజర్ నవీన్ చారి, క్యాంపు కోఆర్డినేటర్, డి, మహేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్, నర్సులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వం...

మచిలీపట్నం,మార్చి12,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో రాష్ట్రంలోని లక్షలమంది విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం ద్రోహం చేసిందని,ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో మాటతప్పిందని మాజీమంత్రి పేర్ని నాని విమర్శించారు.విద్యార్థుల ఫీజు బకాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైసిపి పార్టీ ఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం పేర్ని నాని ఆద్వర్యంలో పట్టణంలో ర్యాలీ,ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ చేతకాని మాటలు చెప్పి,వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నేడు చదువుకునే పిల్లల విషయంలో మాటతప్పిందని ఆరోపించారు.అసలు శుష్క వాగ్దానాలు చేయటంలో చంద్రబాబు నాయుడు పేరుగాంచిన వ్యక్తి అని ఎద్దేవా చేశారు.ఎన్నికలు సమయంలో చంద్రబాబు నాయుడు మాటలకు,అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పే మాటలకు ఎక్కడా పొంతన లేదని మండి పడ్డారు.ప్రారంభం నుండే వెన్ను పొట్లకు సిద్ధ హస్తుడని ,పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు కు వెన్నుపోటు పొడిచిన ఘనత ఆయనది కాదా అని ప్రశ్నించారు.మహానుభావుడు ప్రారంభించిన పార్టీని లాక్కొని సొంత పార్టీగా మార్చుకొని,ప్రజలను మోసాగిస్తున్నాడని ద్వజమెత్తారు.నాలుగు వేలకోట్ల రూపాయలు ఫీజు బకాయలు కట్టలేని ముఖ్యమంత్రి ఫీజు రీఎంబెర్స్ మెంట్ ఇస్తానని చెప్పటం సిగ్గుచేటని అన్నారు.ప్రతి సంవత్సరం ఎంత ఖర్చు అవుతుందో తెలియదా అని నిలదీశారు.మాట తప్పిందే కాకుండా ,చేతకాని తనానికి వైసిపిని నిదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత పేర్ని కిట్టు,



మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ అచ్చాభా,వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం తీరుపై వైసీపీ యువత పోరు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 12: : -యువతకు మేలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి 9 నెలలు దాటినా వారికోసం ఎటువంటి హామీలు అమలు చేయ కుండా, అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైకాపా యువత పేరుతో పోరుకు దిగారు. బుధవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, డీఎస్సీ కానీ అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం శోచయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్పా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని రాజా దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక



కార్యక్రమాలు చేపడితే తమ అధినేత వైఎస్ జగన్ ఆదేశం మేరకు ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తమ నిరసన వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం ముద్రగడ పద్మనాభం, నాయకులు దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు కాకినాడ బాలా



త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురువేసి అనంతరము దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయమునకు బయలుదేరారు. అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి వినతి పత్రం అందించారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి..

**- ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పిలుపు.**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 12:-ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర ఇంద్రపాలెంలో గత రెండు రోజులుగా సాగుతుంది. ప్రజల నుండీ అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని సీపీఎం నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా ఇంద్రపాలెంలో ఇప్పటికే వ్యాపార సంస్థలకు విద్యుత్ స్మార్ట్ మిటర్లను బిగించారని, వాటి ఉద్దేశం వాటి పనితీరు ప్రజలకు అవగాహన లేక తీవ్ర ఆందోళనకు గురౌతున్నారనీ తెలిపారు. డిపాజిట్లు పేరుతో భారాలు ప్రారంభమయ్యాయని భవిష్యత్తులో పెరిగే విద్యుత్ బిల్లులు భారాలు తట్టుకోలేమని ప్రజలు ఆందోళన వ్యకం చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ శాఖా కార్యదర్శి సి హెచ్ విజయ్ కుమార్ మట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు షాపులతో ప్రారంభమయ్యి తరువాత ఇళ్ళకు, వ్యవసాయ పంపుసెట్లకు బిగిస్తారని అయన తెలియజేశారు. మోడీ ప్రభుత్వం ఆదేశంతో రాష్ట ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాపితంగా 41 లక్షల 80వేల మీటర్లు బిగించబోతుందన్నారు. ఈ వ్యవహారమంతా ప్రభుత్వ విద్యుత్ శాఖకు సంబంధం లేకుండా అదానీ సంస్థకు అప్పగించడం భవిష్యత్ ప్రమాదాన్ని హెచ్చరించారు. దీనిపై అవగహన పెంచుకుని ప్రజలు వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును అంగీకరించ వద్దని విజయ్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొనే ఆనేక సమస్యలను యాత్ర బృందానికి వారు తెలియ జేశారు. ఇంద్రపాలెంలో నీటి సమస్య దారుణంగా ఉందన్నారు, పంచాయితీ సరఫరా చేస్తున్న నీటిని ఎవరూ తాగడం లేదని, వాడకం నీటిగా మాత్రమే ఉపయోగిస్తున్నామన్నారు. త్రాగునీరు కాకినాడ నుండి డబ్బులకు కొని తెచ్చుకుంటున్నామని తెలియజేసారు. శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉండి దోమలు బెడద భరించరానిదిగా ఉందని ఆవేదన చెందుతున్నారు. ఫీజు రీయింబార్స్మెంట్ అమలుజరగక విద్యార్థులు, తల్లి తండ్రులు ఇబ్బందులు పడుతున్నారు, టెర్మ్ ఫీజులు కట్టించుకోవడం, సర్టిఫికెట్లు కాలేజ్ లో ఇవ్వడం లేదన్నారు. డ్వాక్రా పేరుతో



తీసుకుంటున్న రుణాలకు వడ్డీలు పెరిగి పోతున్నాయని, దొంగతనాలు కూడా పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై సంబందిత అధికారులను కలిసి వినతులు ఇస్తామని తెలియజేశారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు , సిహెచ్. అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, టి. రాజా, సూర్యం, వాసంశెట్టి చంద్రరావు, అనంత, త్రిమూర్తులు తదిరులు పాల్గొన్నారు.

# నియోజక అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి..







**- కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోండి....**

**- సీఎం ను కోరిన కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 12 :- రోడ్లు, బ్రిడ్జి ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి నియోజక అభివృద్ధికి చేయూతనివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు కోరారు.అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి రోడ్లు, కమ్యూనిటీ హాల్ లు,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు,2014-19 మధ్య నిర్మాణం మొదలై గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయిన కొంగోడు,గంగనాపల్లి బ్రిడ్జి, పరకాలువ బ్రిడ్జి, కొంగోడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల మెమొరాండం ను సీఎం కు అందజేశారు. నియోజక వర్గంలో తెదేపా కార్యకర్తలు నిరాశలో ఉన్నారని..వారు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళారు.

ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**సంబంధిత మంత్రులు,అధికారులను పిలిచి..**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏ ఒక్కరూ బాధపడినా సహించేది లేదని.. రోడ్లు , బ్రిడ్జిలు, కమ్యూనిటీ హాల్ లు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తొలుత విజయవాడలోని సిఆర్డిఏ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణను "పిల్లి" దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నియోజక అభివృద్ది పనులపై చర్చించి నిధులు కేటాయించాలని కోరారు.అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ను విజయవాడలోని వారి క్యాంప్ కార్యాలయంలో "పిల్లి" దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నియోజక వర్గ సమస్యలపై చర్చించి తెదేపా కార్యకర్తలకు అండగా నిలవాలని, వారికి ప్రాముఖ్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, నియోజక అభివృద్ధికి,పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం విజయవాడలోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని ముఖ్యనేతలు, క్లస్టర్ లు, మాజీ సర్పంచ్ లు,మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీల, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్లుతో సమావేశం ఏర్పాటు చేసి నియోజక వర్గంలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్ర కార్యాలయ పరిశీలన సభ్యులకు, నియోజక అబ్జర్వర్ కుడిపూడి సత్తిబాబు దృష్టికి తీసుకువెళ్లారు.

# గాదే యువసేన ఆధ్వర్యంలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాపట్ల (నిజం చెపుతాం)వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదె యువసేన ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా,బాపట్ల నియోజకవర్గం, విట్టలవానిపాలెం మండల కేంద్రంలోని %హూ=% ఐలాండ్ సెంటర్ నందు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి మరియు %వీూణూ% ఆఫీస్ వద్ద ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అభిమానులు కార్యకర్తల నడుమ అత్యంత ఘనముగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దేగల రవిరెడ్డి,అలవల అశోక్ రెడ్డి,బాల శివకృష్ణారెడ్డి, గోవతోటి అజయ్,పులి నాగేశ్వరరావు,చేబ్రోలు రవికుమార్, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి మరియు గాదె యువసేన పాల్గొన్నారు.

# వైసిపి చేసే అసత్య ఆరోపణలు, ఫీజు పోరు డ్రామాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు.... పల్లం సరోజిని...

బాపట్ల (నిజం చెపుతాం)నాడు ఫీజు బకాయిలు జగన్ ఎగ్గొట్టి , నేడు యువతతో ఫీజు పోరు పేరుతో డ్రామాలు ఆడొద్దు జగన్, నిజంగా ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని మీకు అనిపిస్తే అసెంబ్లీ సాక్షిగా అక్కడ ప్రస్తావించండి,దయచేసి యువత జీవితాలతో డ్రామాలాడవద్దు, ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ అన్నా ఇచ్చారా, నిరుద్యోగులను, యువతన మోసం చేసిన మీరు మాట్లాడుతుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది.. మీరు చేసిన బాకీలు,నేడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది ,బకాయిలు పెట్టిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని టిడిపి బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ పేర్కొన్నారు. జగన్ పెట్టిన ఫీజు బకాయిలు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఫీజు పోరు అంటూ వైసీపీ పిలుపునివ్వడంపై ఇదేం తీరు జగన్ అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వకుండా వారిని ఎంతో వేధించాడు జగన్. పీజీ విద్యార్థులకు అయితే అసలు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేదే లేదన్నాడు. అదేమని అడిగితే లాఠీ చార్జీలు చేయించాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు గారి ఆదేశాలతో ఈ ఏడాదికి రూ. 788 కోట్లను నేరుగా కాలేజీలకు చెల్లించిన కూటమి సర్కార్... జగన్ ఎగ్గొట్టిన రూ. 4,271 కోట్ల పాత బకాయిలను కూడా విడతల వారీగా చెల్లించేందుకు అంగీకరించింది. నాడు విద్యుత్ చార్జీలు 10 సార్లు పెంచి, తాను పెంచిన విద్యుత్ చార్జీలు పై తానే ధర్నా చేస్తున్నారని జగన్ పై ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యుల నారా లోకేష్ గారు, ఒక ప్రణాళికతో వెళుతున్నారని సంక్షేమం ,అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్నారని , అలాగే బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుగారు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్నారని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నీటి చెరువుల విషయంలో, రహదారుల విషయంలో, ఆక్వా కల్చర్ రైతుల సమస్యల విషయంలో, టూరిజం డెవలప్మెంట్ విషయంలో, హాస్పటల్ అభివృద్ధి విషయంలో అధికారులు, నాయకులతో కలిసి చర్చించుకుంటూతనదైన శైలిలో పక్కా ప్రణాళికతో కొనసాగుతున్నారని, గతంలో ముఖ్యమంత్రులు తీసుకువచ్చి నిధులు ఇస్తున్నామని ప్రగల్బాలు పలికిన నాయకులు, ఆ పనులు ఎందుకు చేయలేదో, ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని, చేతనైతే అభివృద్ధికి సహకరించాలి ,



మీకు అవకాశం ఇచ్చిన ఐదు సంవత్సరాల లో ఏమాత్రం అభివృద్ధి చేశారు ప్రజలకు తెలుసు అని అందుకే ప్రజల ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఆమె తెలియజేశారు, బాపట్ల పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎంపీ, మంత్రులు మరియు ప్రతి ఎమ్మెల్యే కొనసాగుతున్నారని పల్లం సరోజిని తెలియజేశారులి

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది

### - సమాచార శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి):అసెంబ్లీ సమావేశాలలో సమాచార శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే లు కొణతల, కాలువ శ్రీనివాసులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానం ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, రేషన్ కార్డు ఉన్న చోటే జర్నలిస్ట్ లకు స్థలం కేటాయించి, ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి అనగాని తెలిపారు. ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తోందని అసెంబ్లీ లో ఎమ్మెల్యే లు అడిగిన ప్రశ్నకు ఆయన వివరణ ఇచ్చారు.

# జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్... పేరు ఇదే!...

### - మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
### - పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ
### - భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 12 :-ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యారావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు.భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.




# ఐవిఆర్ఎస్ సర్వేలో రెండవ స్థానంలో అన్నవరం దేవస్థానం



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ ఆలయాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై చేపట్టిన ఐవిఆర్ఎస్ సర్వేలో కాకినాడ జిల్లా లోని అన్నవరం దేవస్థానం గత నెల కంటే ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో స్థానానికి ఎగబాకింది. గత నెలలో చివరిస్థానంలో ఉన్న అన్నవరం దేవస్థానం ర్యాంకింగ్ లో తన స్థానం మెరుగు పరచుకుంది. రెండవ నెల సర్వేలో సింహాచలం దేవస్థానం మొదటి స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో అన్నవరం దేవస్థానం నిలిచింది.

# రాబోయే రోజులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దే..

### - పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి


తూర్పుగోదావరి జిల్లా మార్చి12 నిజం చెప్తా న్యూస్ అనపర్తి రాబోయే ఎన్నికలు ఏవైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అని అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. 15వ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు . స్థానిక ఎర్రకాలువ వంతెన దగ్గర లో ఉన్న స్వర్గీయవైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘణనివాళులు అర్పించి పార్టీ జెండా ఎగురవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణుల మధ్య డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ప్రజల యొక్క మద్దతుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వచ్చిన పార్టీ శ్రేణులకి అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, అనపర్తి సర్పంచ్ శ్రీమతి వారా కుమారి, అనపర్తి నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు కొండేటి భీమేశ్వర స్వామి, అనపర్తి నియోజకవర్గ లీగల్ విభాగం అధ్యక్షులు వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, అనపర్తి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సత్తిబాబు, అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళి మోహన బాలకృష్ణారెడ్డి (మురళి), తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లభ శెట్టి రామ సతీష్, మల్లిడి బులి వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, రవి , సూర్యనారాయణ , వీరయ్య కాపు , మల్లిడి సునీల్ రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, బుల్లియ్య, సత్తి పోతా రెడ్డి, ఎం సీ ఏ జిమ్మీ, శంకర్ బాబు , సాంబత్తుల చంటి, బొట్టు ముత్యాలరావు , తిరగటి శివ , సత్తి వెంకట రామారెడ్డి, సత్తి గంగిరెడ్డి, పెద్ద బుజ్జి , అబ్రహం, చింతా రామారావు ,



సోమరాజు , చిన్న వెంకటరెడ్డి, అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ దుర్గారెడ్డి, ఇబ్రహీం అధిక సంఖ్యలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి జనరిక్ మందుల షాపు వద్ద దుర్గంధం తో పాటు ప్రమాదంగా మారిన కాలువ...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 12, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వద్ద జనరిక్ మందుల షాపు వద్ద మురుగు కాలువపై మూత లేక ఒకవైపు భరించలేని దుర్గంధం మరోవైపు మందులు తీసుకోవడానికి వచ్చిన వారు ప్రమాదవశాత్తు ఆ మురుగు కాలువలో పడితే ఇంక అంతే సంగతులు ఈ కాలువపై మూత ఏర్పాటు చేసి కార్పొరేషన్ వారు కాస్త బ్లీచింగ్ చల్లి ప్రజలు ఆరోగ్యంతో పాటు ప్రమాదాల నుండి కాపాడాలని ఆసుపత్రి వద్ద మందులు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు వాపోతున్నారు.

# ప్రజలకు మంచి చేసింది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వమే

తూర్పుగోదావరి జిల్లా మార్చి 12 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలం రామవరం గ్రామంలో ఘనంగా వై.ఎస్.ఆర్.సి.పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి వైఎస్సార్సీపి జెండా ఎగరవేసిన అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై ఎస్ ఆర్ సి పి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి యువజన విభాగమ అధ్యక్షుడు పడాల దుర్గారెడ్డి (ఆర్కే)రామవరం: ప్రజలకు మేలు జరిగింది గతవైయస్ ఆర్ సిపి ప్రభుత్వలోఅని ప్రజలకు మేలు చేసిన నాటి ముఖ్యమంత్రివైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వైయస్సార్ సిపి తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వై ఎస్ ఆర్ సి పి 15వ దినోత్సవం స్థానిక వైయస్సార్సీపి గ్రామ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం వై ఆర్ సి పి యువజన విభాగం అధ్యక్షులు నల్లమిల్లి దుర్గా రెడ్డి (ఆర్కే)లుస్థానిక సచివాలయం ఎదుర వై ఎస్ ఆర్ సి పి ఎగరవేసి కేక్ కట్ చేశారుచేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ సి పి ఏర్పడి 14 వసంతాలు పూర్తి చేసుకుని 15వ సంతంలోకి అడుగు పెట్టిందని పార్టీ ఏర్పడి 14 సంవత్సరాల అవుతున్న కేవలం ఐదు సంవత్సరాల మాత్రమే వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన చేసిందని పరిపాలన సాగిన వైసిపి ప్రభుత్వం లోనే ప్రజలకు మేలు జరిగిందని అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, రాష్ట్రంలో విద్య వైద్య రంగాలు లో గత లో లేని విధంగా అభివృద్ధి చెందాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకట రెడ్డి, గ్రామ పంచాయితీ పాలకమండలి సభ్యురాలు కర్రి రుక్మిణి కుమారి మంగిరెడ్డి, ప్రాథమిక




ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకట రెడ్డి , కె.సుధాకరరెడ్డి,పార్టీ నాయకులు కర్రి గోపాల రెడ్డి, నల్లమిల్లి బుజ్జి, నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి, లంక శ్రీను, గుత్తుల శ్రీను గుత్తుల రామచంద్రరావు నల్లమిల్లి వెంకటరెడ్డి చింతా ప్రభాకర రెడ్డి పులగం శివా రెడ్డిపలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అసెంబ్లీ ముట్టడిస్తారన్న ముందస్తు సమాచారంతో మాజీ సర్పంచ్లను అరెస్ట్ చేసిన పోలీసులు

**- అక్రమ అరెస్టులను ఖండించిన చందుర్తి మాజీ సర్పంచులు**

**- కక్ష్య సాధింపుతో తమ బిల్లులను విడుదల చేయడం లేదు: జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య**

చందుర్తి మార్చి 12(నిజం న్యూస్):తెలంగాణ అసెంబ్లీ ముట్టడిస్తారన్న కారణంతో జిల్లా తాజా మాజీ సర్పంచ్లను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. చందుర్తి మండలంలోని పలువురు మాజీ సర్పంచ్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా జిల్లా తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ అధ్యక్షుడు దుమ్మ అంజయ్య మాట్లాడుతూ ప్రజా పాలనా అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య సాదింపు ధోరణితో మాజీ సర్పంచుల యొక్క సుమారు వేయి కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అక్రమంగా అరెస్టులను చేపిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. వారి వెంట సిరికొండ శ్రీనివాస్ తదితర మాజీ సర్పంచులు ఉన్నారు..

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చందుర్తి మార్చ్ 12 (నిజం న్యూస్): చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామనికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సిసి రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి. 14 లక్షల విలువైన సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆది శ్రీనివాస్ అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ ఏ ఎంసి డైరెక్టర్ కరీమ్, మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల, బాణాల లక్ష్మా రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్, పోతుగంటి రఘుపతి, పోతుగంటి రంజిత్, చిగుర్ల మల్లేశం, చిగుర్ల నాగేష్,భూమాండ్ల కొమురయ్య, మ్యాదరి లచ్చయ్య, పుల్లూరి జెలందర్, భూమాండ్ల మధు, తదితరులు పాల్గొన్నారు.



# మల్యాల గ్రామంలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు బిజెపి నాయకులు వికాస్ రావు కి ఆహ్వానం

చందుర్తి మార్చి 12(నిజం న్యూస్): మన మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించే ప్ర ప్రథమ బ్రహ్మోత్సవాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణానికి రావాలని బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ ని ఆలయ కమిటీ కలిసి ఆహ్వానం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు అల్లాడి రమేశ్, మార్త సత్తయ్య, మొకిలే విజయేందర్, సిరికొండ శ్రీనివాస్, లోకోజి సతీష్, పాటి సుధాకర్, దురిశెట్టి రాజు, మూడపెల్లి ముఖేష్ మరియు ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొల్లమాంబ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట మర్చి 12(నిజం చెపుతాం ) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామాయణాన్ని సంస్కృతం లో నుంచి తెలుగులోకి అనువాదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మూడపల్లి అశోక్ అన్నారు. మొల్లమాంబ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రిలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ, జిల్లా నాయకులు చిమ్మనగొట్టు శేఖర్, హరీష్, అనిల్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

# జన సేన యువ నేత చరణ్ తేజ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: ప్రెస్ క్లబ్ సభ్యులు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:12చిలకలూరిపేట : నియోజకవర్గ జన సేన యువ నాయకులు మండల నేని చరణ్ తేజజన్మదినాన్నిపురస్కరించుకుని ,ఆయన అభిమానులు ఏర్పాటు చేసినటువంటి వేడుకలలో ఆత్మీయ అతిథిగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ పాల్గొని యువ నేత మండల నేని చరణ్ తేజ కు శాలువ తో సత్కరించి తలపాగను అలంకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతు మానవ సేవే పరమావధి గా ఆపదలో ఉన్నవారిని అదుకోవటం,



అపన్న హస్తం అందించటం లో చరణ్ తేజ ముందు వరసలో ఉంటాడని కొనియాడారు, భవిష్యత్తు లో కూడా చరణ్ తేజ సేవా కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల ఆశీస్సులు అందుకోని నిండు నూరేళ్ళు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ దరియా వలి, కొచ్చర్ల చందు, సుందర్ బాబు, మనోహర్, రమేష్, రావిపాటి రాజా, శ్రీ కాంత్, బైర సతీష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ జన్మదిన వేడుకలు

**- వాడవాడలా ఏర్పాటైన జన్మదిన ఫ్లెక్సీలు, నరసరావుపేట సెంటర్లో ఆకర్షణమైన భారీ కట్ అవుట్**

**- పండుగ వాతావరణంలో శుభాకాంక్షలు తెలపటానికి తరలివచ్చిన అభిమానులు**

**- వేలాది మంది అన్నదానం, సేవా కార్యక్రమాలు**

**- ఇంతమంది అభిమానులను అందించిన పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు:చరణ్‌తేజ**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:12చిలకలూరిపేట:రాజకీయాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను త్రికరణ శుద్ధిగా పాటిస్తూ పార్టీ బలోపేతానానికి కృషిచేస్తూ, మరోవైపు కష్టాల్లో ఉన్న వారిని నిస్వార్థంగా ఆదుకునే మానవతావాది మండలనేని చరణ్‌తేజ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. జనసేన నాయకులు మండల నేని చరణ్‌తేజ జన్మదినాన్ని బుధవారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. చరణ్‌తేజకు శుభాకాంక్షలు తెలపటానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తరలి వచ్చారు. వారి సమక్షంలో జన్మదిన కేక్‌లను కట్ చేశారు. పూలమాలలు, శాలువలు కప్పి చరణ్‌తేజను సత్కరించారు. సూదీర్ఘ ప్రాంతాలల్లో ఉన్న పలువురు ప్రముఖులు చరణ్‌తేజకు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రధాన వీధుల్లో చరణ్ తేజకు శుభాకాంక్షలు తెలుపుతూ చరణ్‌తేజ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలసి ఉన్న పెద్ద ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో పెద్ద బెలున్లు ఎగుర వేసి కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటు కున్నారు. గడియార స్థంబం సెంటర్‌తో పాటు పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసి వేలాదిమందికి అన్నదానం చేశారు. పట్టణంలో చరణ్‌తేజ జన్మదినం సందర్భంగా జనసేన జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంతో చరణ్‌తేజ ముందంజలో ఉన్నారని కొనియాడారు. పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ జనసేన లో యువత భాగస్వామాన్ని పెంచారని గుర్తు చేశారు. ప్రజలతో మమేకమౌతూ, వారికి భరోసా కల్పిస్తూ, వారి అవసరాలు తీరుస్తూ చరణ్‌తేజ గొప్ప నాయకుడిగా ఎదగారని ప్రశంసించారు. భావితతరానికి తన సేవా కార్యక్రమాల ద్వారా చరణ్‌తేజ స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

**ఇంతమంది అభిమానులను అందించిన పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు:చరణ్‌తేజ**

ఈ సందర్భంగా మండలనేని చరణ్‌తేజ మాట్లాడుతూ వేలాది మందిఅభిమానులనుసంపాదించుకోవటానికి కారణమైన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా విస్తృత సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయటంతో పాటు, ఘనంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జనసేనికులు, వీర మహిళలకు రుణపడి ఉంటాన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు కూటమి ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకున్న సగటు ప్రజలకు సేవ చేయటానికి,వారికి అండగా నిలిచేలా పనిచేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామా, గ్రామానా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి అవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోయేలా పాటు పడాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆయన %ఔఔఔ.జీూచీూజుచీూజనూ=ూచీ-ుజుజీూ.జూవీ%, వెబ్సైట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలనేని చరణ్‌తేజ సైన్యం, జనసైనికులు, వీర మహిళ, పలువురు అభిమానులు తదితరులు ఉన్నారు.



# మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలి.: సంజీవరావు..

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:12 నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో స్వరూప రాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సంజీవరావు పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు వారి వారి గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు స్పందించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం వచ్చినందున గ్రామాల్లో మంచి నీటి సరఫరాపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన వారికి వివరించారు. దీనితో పాటుగా అంటు వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య పనులు నిరంతరం నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రస్తుతం మండలంలో మంచి నీటి ఎద్దడి లేదని, వేసవికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని పలువురు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ పి. సిద్ధలింగ మూర్తి, ఎంపీపీ తలతోటి రాణి, తహశీల్దార్ ఆలపాటి వెంకట రమణ, వ్యవసాయ అధికారి అందె హరిప్రసాద్, వైద్యురాలు జ్ఞానేశ్వరి, పశువైద్యులు, ఏపీవో రామారావు, ఎపిఎం రమేష్ బాబు, పీఆర్ ఏఈ కిలారు వెంకటేశ్వర రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, అంగన్వాడీ పర్యవేక్షకురాలు నిర్మల కృష్ణ మాల, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సైదారావు, కెనెడీ, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు కొరియర్లు మరియు ఇద్దరు మిలిషియా సభ్యులు అరెస్ట్ చేసిన వాజీడు పోలీసులు

ఏటూరునాగారం మార్చి12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా సిపిఐ మావోయిస్టు కార్యకాలపాల కట్టడిలో భాగంగా ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని మురుమూరు రోడ్డు మూలమలుపు వద్ద తేది: 11.03.2025 నాడు సాయంత్రం 18:30 గంటల సమయంలో వాజీడు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు అనుమానస్పదా స్థితిలో ఉండగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి ప్రేలుడు సామాగ్రి కార్డెక్స్ వైరు, డెటోనేటర్స్ మరియు టిఫిన్ బాక్స్, బ్యాటరీస్, మెడిసిన్స్, ఇతర వస్తువులు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనము చేసుకొని వారిని విచారించగా వారి వివరాల ప్రకారం : 1) ఇల్లెందుల విజయ్, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్,తిమ్మంపేట గ్రామం, జాఫర్ ఘడ్, మండలం, జనగాం జిల్లా. 2) ఈరెల్లి నాగరాజు, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్, తీగారం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం, జనగాం జిల్లా. 3) మడివి పాండు, సిపిఐ మావోయిస్టు మిలిషియా సభ్యుడు, పామునూరు గ్రామం, బర్లగూడెం వెంకటాపురం మండలం, ములుగు జిల్లా.) మడివి భీమా లేటు బూదు, సిపిఐ మావోయిస్టు మిలిషియా సభ్యుడు, పామునూరు గ్రామం, బర్లగూడెం వెంకటాపురంమండలం, ములుగు జిల్లాగత కొంత కాలంగా ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు , దామోదర్ కి కొరియర్లుగా మరియు పాములూరు గ్రామానికి చెందిన మడివి పాండు మరియు మడివి భీమా మావోయిస్టు పార్టీలో మిలిషియా సభ్యులు గా పని చేయడం జరుగుతుంది. ఈ నలుగురు నిషేదిత మావోయిస్ట్ పార్టీ సూచనలు మేరకు వారికీ నిత్యవసర వస్తువులు మరియు ఐ ఈ డి ల తయారీలో ఉపయోగించే ప్రేలుడు సామాగ్రి సరఫరా చేస్తూ, పోలీస్ పార్టీల యొక్క కదలికల సమాచారం తెలుసుకొని పార్టీ కి తెలియజేస్తూ సిపిఐ మావోయిస్టు పార్టీ కి సహకరిస్తున్నారు అని మా విచారణ లో తెలిసినది. ఈ విధంగా తేది: 10.03.2025 నాడు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు, దామోదర్ వారి పార్టీ కొరియర్లు అయినా ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజులకి వారికీ కావాల్సిన వస్తువులు, మెడీసీన్స్ మరియు వారి వద్ద ఉన్న ప్రేలుడు సామాగ్రి తీసుకొని మురుమూరు మూలమలుపు వద్దకు వస్తే, వీరిని పార్టీ వద్దకు తీసుకొని రావడానికి పాములూరు కి చెందిన ఇద్దరు మిలిషియా సభ్యలను మద్దతుగా పంపుతానని సమాచారం పంపగా తేదీ: 11.03.2025 నాడు ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజు ఇద్దరు కలిసి విజయ్ యొక్క మోటార్ సైకిల్ మీద పార్టీ చెప్పిన సామాన్లు తీసుకొని మూరమూరు మూల మలుపు వద్దకి చేరుకున్నారు, అప్పటికే పార్టీ ఆదేశాల మేరకు పాములూరు గ్రామానికి చెందిన మిలిషియా సభ్యులు మడివి పాండు మరియు మడివి భీమా తిరుగు ప్రయాణంలో పోలీసులను చంపడానికిఐ ఈ డి లు ఆమర్చడానికి వారి వెంట ప్రేలుడు సామాగ్రి మరియు పార్టీ కోసం కొన్ని వస్తువులు తీసుకోని మూరమూరు మూల మలుపు వద్దకు చేరుకోగా, అక్కడ వేచియున్న ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు లను కలుసుకొని మావోయిస్టు పార్టీ ఆదేశాల మేరకు ఈ నలుగురు పార్టీ వద్దకు వెళ్తుండగా వీరిని అరెస్ట్ చేయడం జరిగింది. తదుపరి రిమాండ్ నిమిత్తం గౌరవ కోర్టు ఎదుట వీరిని హాజరుపరిచడం కొరకు పంపనైనది. ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏ ఎస్పీ ఏటూరునాగారం తెలియపరిచినారు. ఈ కార్యక్రమం లో భాగంగా బండారి కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటాపురం, వాజేడు ఎస్సై రాజుకుమార్ , వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ మండల సమైక్యకు ఆర్టిసి బస్సు




కొత్తగూడ మండల రిపోర్టర్ మార్చి 12(నిజం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం శ్రీ శ్రీ గుంజేడు ముసలమ్మ మండల సమాఖ్య కొత్తగూడ కు ఇందిరా మహిళా శక్తి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించే బస్సు వచ్చినందున సంతోషం వ్యక్తం చేసిన మండల సమైక్య సభ్యులు.

# గార్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని

**- ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు అఖిలపక్షం వినతిపత్రం.**



గార్ల, మార్చి 12, నిజం న్యూస్ : - మండల కేంద్రమైన గార్ల, చుట్టుపక్కల గ్రామాలకు మహబూబాబాద్ జిల్లా నుండి ఒక్క బస్సు కూడా సౌకర్యం లేనందున ప్రయాణికుల సౌకర్యాలు వెంటనే పలు విధాల బస్సు సౌకర్యాలు కల్పించాలని, అఖిలపక్షం గ్రామ పెద్దల, పలు రాజకీయ నాయకుల తరపున కార్గో సేవలు కార్యక్రమానికి ఆర్టీసీ ఆర్ ఎం మేనేజర్ రామారావు, సంబంధిత అధికారులు విచ్చేసిన సందర్భంగా వినతిపత్రం మార్చి 10 గురువారం నాడు ప్రారంభోత్సవం సందర్భంగా అందజేశారు. వెంటనే రీజినల్ మేనేజర్ రామారావు స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో ఫోన్ ద్వారా విషయాలను తెలియపరచి వెంటనే కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని, తెలిపారు. గార్లకు విన్నంతవరకు బస్సు సౌకర్యములు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ తరపున రామయ్య వేలాద్రి నరేందర్ శివకుమార్ తదితర సంబంధిత అధికారులు, కార్గో సేవల తరపున అప్పిరెడ్డి, నాగబాబు, అఖిలపక్షం గ్రామ పెద్దల తరుపున గుండా వెంకట రెడ్డి గంగావత్ లక్ష్మణ్ నాయక్ లాయర్ విశ్వ పానుగంటి రాధాకృష్ణ కందునూరి శ్రీనివాస్ హోతి రామ్ నాయక్ హరి నాయక్ ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఆర్సి ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన బానోత్ వెంకన్న



ఏటూరునాగారం(ములుగు) మార్చి12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా కేంద్రంలోని ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులుగా, కుదురుపాక రాజేష్, బానోత్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా, జానుపట్ల జయరాజ్, కంచర్ల రాజు, కన్వీనర్ గా తిప్పనపల్లి రాజు, కో కన్వీనర్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీగా, కనకం సంజీవ, జిల్లా లీగల్ టీం అడ్వైజర్, అడ్వకేట్, కన్నోజు సునీల్ కుమార్, లను నియమించినట్టు అంతర్జాతీయ మా హక్కుల కమిషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు భానోత్ వెంకన్న ప్రకటనలో తెలిపారు, మానవహక్కుల పరిరక్షణ కోసం బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేసి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక కాబడ్డ జిల్లా కమిటీ సభ్యులకు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..




**-ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

తొర్రూరు మార్చ్ 12(నిజం చెప్పుతాం)విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. బుధవారం మండలంలోని మడిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గా వి. అన్వేష్, ఉపాధ్యాయులుగా సాత్విక్, రాము, లక్ష్మణ్, సుస్మిత, తేజస్విని, అక్షిత, సాయికిరణ్, సురేష్ , సాయి ప్రసాద్ లు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం తాటికాయల సురేందర్ అభినందించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం పరిపాల దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సోమేశ్వర్, జి.బాలు నాయక్, బ్రహ్మచారి, ఎ.సంధ్యా, మనోజ్ కుమార్, ఐ. కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల వ్యాపారుల వల్ల లక్షలాది రూపాయలు

# నష్టపోతున్న ప్రభుత్వం..

- కూలీల శ్రమను దోచుకుంటున్న ఇటుక బట్టీల వ్యాపారాలు.
- ఇటీవల వరుస కథనాలతో "నిజం చెబుతాం" దినపత్రికలో వార్తా కథనాలు వెలబడ్డాయి.
- పలు పత్రికలలో ఇటుక బట్టి వ్యాపారులపై పలు కథనాలు వెలు వడ్డ సంబంధిత ఒక్క జిల్లా అధికారి కూడా స్పందించలేదు.
- ప్రభుత్వ ఖజానాకు పెద్ద మొత్తంలో గండిపడుతున్నా నోరు మెదపని జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు.
- ప్రభుత్వాన్ని, అమాయక కోయ గిరిజనులను మోసం చేస్తూ ఇటుక బట్టీల వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న వీరిని అడ్డుకునే అధికారులు లేరా?.
- ప్రస్తుతం బయ్యారం పెద్ద చదువు నుండి అర్ధరాత్రి టిప్పర్లతో, ట్రాక్టర్లతో ఇటుకలు తయారు చేసే మట్టిని దొంగతనం గా తోలుతున్న మాకెందుకులే అని సంబంధిత ఉన్నత అధికారులు నోరు మెదపడం లేదు. కాలు కదపటం లేదు.
- లేక సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులకు ఎవరికి ముట్టే అమ్యామ్యాలు వారికి ముడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.
- ఇప్పటికైనా సంబంధిత డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు వీరిపై చర్యలు తీసుకుంటారా?.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలం నుండి నామాలపాడు వరకు రోడ్డుకు ఇరువైపులా గిరిజనేతరులు ఇటుక బట్టీలు పెడుతూ, అటు ప్రభుత్వానికి, ఇటు అమాయక గిరిజన కోయలను మోసం చేస్తూ, కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. బయ్యారం మండలం మొదలుకొని నా మాలపాడు వరకు సుమారు రోడ్డు ప్రక్కన 50 వరకు ఇటుక బట్టీలు ఉన్నాయి. ఈ బట్టీలను కాలుస్తున్నప్పుడు వెలబడుతున్న కాలుష్యం రోడ్డుపైన వెళ్లే బస్సులకు లారీలకు ఇతర ద్విచక్ర వా హనం వాహనాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటుక బట్టీలు కాల్చేటప్పుడు వచ్చే పొగ పీల్చడం వలన శ్వాసకోశ రోగాలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఖజానాకు పెద్ద మొత్తంలో గండి. ఒక ఇటుక బట్టి పెట్టాలి అని అనుకున్నప్పుడు సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి. ఇటుక బట్టీల తయారీకి మట్టి ముఖ్యం ఈ మట్టిని సంబంధిత చెరువుల నుండి తీసి తోలుకుంటారు. దీనికి నీటిపారుదల శాఖ, మైనింగ్ శాఖ వారు అనుమతి ఇవ్వాలి. అలాగే ట్రైబల్ యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ఏరియా లో గిరిజనేతరులు ఇటుక బట్టీల వ్యాపారం చేస్తున్నారు. కాబట్టి సంబంధిత గిరిజన కోయల కు సంబంధించి వారు పంటలు పండించుకునే భూములను అతి తక్కువ ధరకు లీజుకు తీసుకొని అటు గిరిజన కోయలను కూడా మోసం చేస్తున్నారు. ఇటు ప్రభుత్వాన్ని, అటు అమాయక గిరిజన కోయలను, వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా గిరిజనేతరులు కోట్లాది రూపాయల ఇటుక వ్యాపార%శీ% చేస్తున్నారు. జిల్లాలోని పలు పత్రికలు గిరిజనేతరులు చేస్తున్న అక్రమ ఇటుక బట్టీల వ్యాపారాన్ని సాక్షాలతో ప్రచారం చేస్తున్న సంబంధిత జిల్లా అధికారులు కానీ, రాష్ట్ర అధికారులే కానీ "నిమ్మకు నీరెత్తినట్లు"ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బయ్యారం మండలం నుండి నామాలపాడు చివరకు ఇల్లెందు వరకు గత 20 సంవత్సరాల నుండి గిరిజన యాక్టివ్ ఉన్న గిరిజనేతరులు ఇటుక బట్టీల వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారు. ఏజెన్సీలోని ట్రైబల్ ఆక్ట్ కు విరుద్ధంగా ట్రైబల్స్ కి వ్యతిరేకంగా, వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకునీ అటు ప్రభుత్వానికి ఇటు అమాయక గిరిజన కోయలను గిరిజనేతరులు మోసం చేస్తున్నారు.అర్ధరాత్రి బయ్యారం పెద్ద చెరువు నుండి ఇటుకల తయారీకి మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తోలుతున్న సంబంధిత అధికారులు చోద్యం చేస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఒకరిద్దరు కోయల ద్వారా ప్రభుత్వం వద్ద నుండి పర్మిషన్లు తీసుకుని ఆ పర్మిషన్ల మీదనే సుమారు 40 బట్టీల వరకు నడుస్తున్నవి. దీనివలన ప్రభుత్వ ఆదాయం పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుంది. సంబంధిత గ్రామపంచాయతీలకు రావలసిన రాయితీలు కూడా ఎగకొట్టే ఘనులు ఈ గిరిజనేతరులు. ఒక్కొక్క బట్టి యజ మాని తను బట్టిలను నుండి 20 లక్షల నుండి 80 లక్షల వరకు ఇటుకలు తీస్తున్నారు. ఈ విధంగా సుమారు 50 ఇటుక బట్టీల వరకు ఉన్న ఈ బట్టీలకు ఎన్ని లక్షల ట్రిప్పుల మట్టిని తోలుతున్నారో ఊహించుకోవచ్చు.

ఈనాటి వరకు ఒకరిద్దరూ ఎస్టీలకు తప్ప కొత్తపేట, నామాలపాడు పంచాయతీలో ఎవ్వరికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని ఇరిగేషన్ రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు వివరణ వివరణ ఇవ్వడం జరిగింది. ఒక బట్టి ఉంది ఒక లక్ష ఇటిక తీస్తే దాని ధర ఆరు లక్షల 30 వేల రూపాయలకు అమ్ముతున్నారు. ఇటుక బట్టీలలో పనిచేసే అమాయక లేబర్ ను మోసం చేస్తున్న విధానాన్ని చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. ఒరిస్సా ఛత్తీస్గఢ్ల నుండి లేబర్ను తీసుకొచ్చి వారికి ఎటువంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ఇక్కడికి తీసుకు వచ్చి వారిని ఇటుక తీసేందుకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా, వారికి సక్రమమైన సదుపాయం కల్పించకుండా, అరా కొర గుడిసెలు వేసి వాళ్లను అందులో నివాసం ఉంచి వారి పిల్లలతో సహా చిన్నపిల్లలు అనే వివక్ష లేకుండా వారితో కూడా వెట్టిచాకిరి చేయిస్తూ గత 20 సంవత్సరాల నుండి కోట్లు గడిస్తున్న గిరిజనేతరుల ఇటుక బట్టీల వ్యాపారం "మూడుపూలుఆరుకాయలుగా" విరాజుల్లుతుంది. సంబంధిత జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడి, రెవెన్యూ తహసిల్దార్, పొల్యూషన్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అడవికి ఆనుకొని ఉన్న బట్టీలలో అర్ధరాత్రి అడవి నుండి కర్రతోలుతూ బట్టీలలో కాలుస్తున్నారు. దీనిపై సంబంధిత ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎందుకు స్పందించడం లేదో వారికే తెలియాలి. కోయ గిరిజనులమైన మా అమాయకత్వా న్ని ఆసరా చేసుకుని గిరిజనేతరులు మా పంట భూములను అతి తక్కువ ధరలకు కౌలుకు తీసుకొని కోట్ల రూపాయలు దండుకుంటున్న వారి పైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల మానవ హక్కుల కోర్టుకు, సివిల్ కోర్టులను ఆశ్రయిస్తామని బయ్యారం మండల గిరిజనులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ఏటూరునాగారం(ములుగు) మార్చి12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా స్టాపర్:మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చొరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో,ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నృత్య ప్రదర్శన...

తొర్రూరు మార్చ్ 12 (నిజం చెప్పుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా లోని స్వర్ణ గిరి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత పేరిణి నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు.శ్రీ రాగ రమ్య కల్చరల్, సోషల్ యాక్టివిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణగిరి ఆలయంలో క్లాసికల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్ పేరిట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, స్థానికుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థులు, మాస్టర్ రాజేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు జాహ్నవి, లాస్విత, మహాన్య, సాయి సహస్ర, ప్రీతిక, విద్వాణి , ఆరోహి, మనస్విని, శ్రీవల్లి, నిశ్చల, నిక్షిప్త అన్వి , కారుణ్య, మణిద్వీప, ఈశా తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన సంబంధిత ఏజెన్సీ అధికారులు

ఏటూరునాగారం(ములుగు) మార్చి12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము తెలంగాణ విత్తన సర్టిఫికేషన్ ఏజెన్సీ కు సంబంధించినటువంటి జెడిఎ సీడ్స్ జి లక్ష్మణ్, డిడి హెడ్ క్వార్టర్స్ కె శంకరయ్య ఏడిఎస్సి బి సంతోష్, ఏడిఎస్సి పి వేమా, ఎస్ సి ఓ అపర్ణ, ఎస్ సి ఓ టి వేణుమాధవ్ ఈరోజు



మొక్కజొన్న నష్టపోయినటువంటి రైతు సోదరుల క్షేత్ర పరిశీలన కోసము హైదరాబాద్ నుంచి రావటం జరిగింది. వారు కన్నాయిగూడెం వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేస్తున్నటువంటి రైతుల క్షేత్ర పరిశీలన చేసి గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు గారికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారి ఆదేశానుసారము కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయినటువంటి రైతు సోదరులకు నష్టపరిహారం ఇప్పిచ్చుట కొరకు అదేవిధంగా బీటీ అనే ఆరోపణతో మొక్కజొన్న యొక్క లీఫ్ అనాలసిస్ మరియు గింజల పరిశీలనకి నమూనాలు సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కి పంపించడం జరుగుతుంది. తదుపరి గౌర వ్యవసాయ శాఖ మాత్తులు ఆదేశానుసారము చర్యలు తీసుకోబడతాయి.



# సాగునీటి సమస్యకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

## -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాములు ధ్వంసం
## -పాలకుర్తి ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ నాయకులే దుష్ప్రచారాలు చేయించారు

తొర్రూరు మార్చ్ 12 (నిజం చెవ్పుతాం)సాగునీటి సమస్యలు తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. అన్నారు. బుధవారం సోమర్ పుట తండా రైతులు మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డాములు నాణ్యత లోపంగా నిర్మించారని,ఆ చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని వాపోయారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిలు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.



# మరిపెడ లో టి జి ఎస్ ఆర్ టి సి ప్రారంభించిన ఏటీసీ రామారావు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 12 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ బస్టాండ్ కంప్లెక్ లోని వేదశ్రీ ఫుట్ వేర్ టీజీఎస్ ఆర్టీసీ కార్గో సెంటర్ ను అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ వరంగల్ ఖమ్మం రామారావు ప్రారంభించారం మరిపెడ పట్టణ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో శివకుమార్ రీజినల్ కంప్యూటర్ ఆపరేటర్ రామయ్య డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నరేందర్ డిఎమ్ఈ నర్సంపేట వేలాద్రి డి ఎంఈ ,బాల్ని గణేష్ , లావణ్య , ఎడెల్లి నాగరాజు , గండసిరి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు కార్గో కాంటాక్ట్ నెంబర్ 8179484778 8074226876



# ఇంటర్ పరీక్షల్లో 15 మంది విద్యార్థులు గైర్హాజరు.

డిండి (గుండ్లపల్లి) మార్చి 12 (నిజం చెపుతాం). నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని దొంతినేని నరసింహారావు ప్రభుత్వ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షల్లో జనరల్ ఇంటర్ విద్యార్థులు 132 మందికి గాను 128 మంది పరీక్షకు హాజరయ్యారని నలుగురు పరీక్ష రాయలేదని, ఒకేషనల్ విద్యార్థులు 76 మందికి గాను 65 మంది పరీక్షకు హాజరు అయ్యారని 11మంది పరీక్ష రాయలేదని కళాశాల సూపరిండెంట్ జుర్రు పాండురంగయ్య బుధవారం నాడు ఒక ప్రకటనలో పై విధంగా తెలియజేశారు.కళాశాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.



# గురూజీ డాక్టర్ శ్రీనివాస్ రావు జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమం





## - శ్రీ పరివార్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం బాపూజీ

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 12(నిజం చెపుతాం న్యూస్ )నర్సంపేటలో శ్రీ పరివార్ ఆధ్వర్యంలో పరమ పూజ్య శ్రీ డాక్టర్ ఎం శ్రీనివాసరావు గురూజీ జన్మదినోత్సవం సందర్భంగా టీచర్స్, వాలంటీర్స్ మరియు సాధకులు బ్లడ్ డొనేషన్ క్యాంపును వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ పరివార్ ఆధ్వర్యంలో టీచర్స్, వాలంటీర్స్, సాధకులు నిర్వహించిన కార్యక్రమంలో 15 యూనిట్ ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన వారిని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేట సూపరిండెంట్ డాక్టర్ కిషన్ లు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఇంచార్జ్ సదానందం బాపూజీ మాట్లాడుతూ శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థ వారు గత 25 సంవత్సరాలుగా యోగా వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దానిలో భాగంగానే ఈ రక్తదానం కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరివార్ టీచర్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం బాపూజీ, శ్రీ పరివార్ ఆఫీస్ మేనేజర్ వంశీకృష్ణ బాపూజీ, ట్రైనీ టీచర్ నరేంద్రచారి బాపూజీ, వాలంటీర్స్ నరేష్, రోజా, భేతి విశ్వబంధు (భాస్కర్) యాకాంబ్రం, రణదీష్, మహేష్, వేణు, అశోక్, రాజు, రాంరాజ్ లు పాల్గొన్నారు.

# గార్ల టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నియమితులైన పల్లా నరసయ్య

గార్ల, మార్చి 12, నిజం న్యూస్:-మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి మరియు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మరియు ఎంపీ బలరాం నాయక్ మరియు పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్, ఆశీస్సులతో ఆదేశానుసారం, ఈరోజు టౌన్ అధ్యక్షుడిగా, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోరుకునే, కాంక్షించే, రాజకీయ అనుభవం కలిగిన, పల్లా నరసయ్య నియమించినట్లు గురువారం నాడు తెలిపారు.ఈ నియమకాన్ని అధ్యక్షులు ధనియాకుల రామారావు, మరియు జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మరియు మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మరియు పిఎసిఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, ఎండి మోహిన్ కత్తుల ప్రశాంత్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారాలతో గార్ల టౌన్ అధ్యక్షులుగా పళ్ళ నరసయ్య నియమించడం గార్ల కాంగ్రెస్ అభివృద్ధికి, రాబోయే స్థానిక ఎన్నికల



కాంగ్రెస్ అభ్యర్థుల కొరకు కృషి చేస్తారని, మండల కేంద్రమైన గార్ల అభివృద్ధి కూడా తోడ్పడుతారని పాటుపడతారని తెలుపుతూ అభినందనలు తెలిపారు.

# ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీని ప్రజలు వినియోగించుకోవాలి

## - సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలతో ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పిస్తున్న సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎల్.ఆర్.ఎస్ రాయితీని 25% వరకు తగ్గిస్తున్నట్టుగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీని ప్రజలకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూనటువంటి అధికారి సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు.సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ. ఈ నెల మార్చి31 వరకు ప్రభుత్వ 25% రుసుము రాయితీ కల్పించడం జరిగింది.లేఔట్ లేకుండా కొన్ని ప్లాట్లు అమ్మి ఇంకా మిగిలిన ప్లాట్లు అమ్ముకోకపోని 2020 లో ఎవరైతే ఎల్.ఆర్.ఎస్ అప్లై చేశారో వారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు ఎల్.ఆర్.ఎస్ కట్టి 25% రాయితీ కూడా పొందే అవకాశం ఉంది. కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొగలరు. దీనివల్ల ప్రజలు బ్యాంకు లోను సదుపాయం కూడా పొందే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన 25% రాయితీని






పొంద్ది ఎల్.ఆర్. ఎస్ కట్టుకోగలరు. ప్రజలకు సబ్ రిజిస్టర్ కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి,అందరూ,ఉపయోగించుకోగలరని మహబూబాబాద్ జిల్లా వాసులకు సబ్ రిజిస్టర్ గా తెలియచేయడంజరుగుతుంది.

# జిల్లాలో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే పక్కాగా నిర్వహించాలి





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 12 (నిజం చెపుతాం)బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావు పల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నాగరాజు అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పంట వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.రైతులు సాగు చేస్తున్న పంటకు సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా క్రాప్ బుకింగ్ సర్వేలో నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుతో మాట్లాడుతూ ఏ రకం వరి వేశారు, పంట సాగు చేయడానికి అనుకూలమైన వాతావరణం ఉందా, నీటి వనరుల కోసం దీనిపై ఆధారపడ్డారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఎక్కడ కొంటున్నారు? ట్రేడర్లు నాణ్యమైన ఎరువులు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు.

# ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



## - ఆలయ అధ్యక్షులు జిల్లల శ్రీనివాస్ రెడ్డి సహాయ కార్యదర్శిగా రాగిరి కేశవులు



ఏదుల మండలం రిపోర్టర్ మార్చి 12 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలోఎర్రగట్టు వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఏర్పాటు ఆలయ ధర్మకర్త ఆదేశాలు మేరకు మొగిలి మశన్న ఆలయ అధ్యక్షులుగా జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కేతమాల్ గోపాలు కాటమొని రమేష్,ప్రధాన కార్యదర్శిగా ఎద్దుల తిరుపతిరెడ్డి కోశాధికారిగా కొమ్ము మల్లయ్య, కార్యదర్శిగాబొగ్గు మద్దిలేటి, కొమ్ము రాములు సహాయ కార్యదర్శి, రాగిరి కేశవులు,రాజాపురం రాములు ప్రచార కార్యదర్శి దాసరి జానకి రాముడు,సలహాదారులు కుమ్మరి పెద్ద వెంకటయ్య ఎర్రముని బీచుపల్లి ఇట్టి కార్యక్రమంలోఆలయ అర్చకులు మొగలి ఆంజనేయులు,కుమ్మరి రాములు, సురేషు సేటు,కమిటీకి సహకరించిన పెద్దలందరకు ధన్యవాదాలు

# కల్తీలు, మోసాలపై, విద్యార్థి చైతన్య సదస్సు

## ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా

డి గోపాల్ నారాయణ, క్యాట్కో వైస్ చైర్మన్ ప్రపంచ వినియోగదార దినోత్సవం కార్యక్రమాన్ని మొగిల్గిడ్డ 150 సంవత్సరాల పురాతన స్కూల్. హైదరాబాద్ స్టేట్ ఫస్ట్ ముఖ్యమంత్రి బురుగుల రామకృష్ణారావు చదువుకున్న పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు రెండు గంటలకు విద్యార్థిలకు కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో కల్తీలు మోసాలపై విద్యార్థి చైతన్య సదస్సును నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి. గోపాల్ నారాయణ క్యాట్కో వైస్ చైర్మన్. డీజీఎం హర్యానా చీఫ్ గెస్ట్ పాల్గొని విద్యార్థులకు ప్రాక్టికల్ గా జంక్ ఫుడ్ మరియు పాలు తేనెలో కల్తీలు ఏలా చేస్తారు ప్రాక్టికల్ గా స్టూడెంట్స్ చూపించడం జరిగింది. విద్యార్థుల్లో మంచి అవగాహన కలిగించడం జరిగింది స్కూల్ హెచ్ఎం జనార్దన్ రెడ్డి సోషల్ టీచర్ మరియు ఉపాధ్యాయ బృందం వెంకట్ రెడ్డి, హిందీ పండిట్ రాజు. స్కూల్ టీచర్లు అందరూ పాల్గొనారు. విద్యార్థులకు కన్స్యూమర్ చట్టంపై బి ఐ ఎస్ ఏలా గుర్తించాలనీ ఎమ్మార్పీ రేటు ఎక్స్పైరీ రేటు పరిశీలించాలని,అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.





# పక్షవాతంతో బాధపడుతున్న వారికి పరామర్శ



## - వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 12 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన గంధం ఉషనయ్య ని పరామర్శించిన 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన గంధం ఉషనయ్య గారికి గతంలో రెండు సార్లు పక్షవాతం రావడం వల్ల ఇంటికే పరిమితం కావడం జరిగింది గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేనందున విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ గారు వార్డుకు చెందిన వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు,గంధం రవి,గంధం మహేష్ ,ఈరపోగు అంజి ,గంధం గాలెమ్మ ,అందరూ కలిసి గంధం ఉషనయ్య గారి ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.

## 32వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**- మణుగూరు ఎం ఎం ఏ ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు.**
**- మేమున్నామంటూ ధైర్యం చెప్పిన తోటి ఉద్యోగులు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: సింగరేణి ,మణుగూరు ఏరియాలో ఎస్ఎంపిసి ఎం ఎం ఏ ప్రైవేట్ సెక్యూరిటీ లో సెక్యూరిటీ సుమారు ఏడు సంవత్సరాలు విధులు నిర్వహించిన సతీష్ అనారోగ్యం కారణంగా తానంతట తానుగా ఉద్యోగం నుండి వైదొలగారు. తోటి కార్మికుని ఆర్థికంగా ఆదుకోవాలన్న దృక్పథంతో.. సెక్యూరిటీ గార్డులు 32 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి శాలువాతో సత్కరించారు. సెక్యూరిటీ సూపర్వైజర్ రాముతార్, సుధాకర్ లు మాట్లాడుతూ ...టీ సతీష్ ఆరోగ్యం సహకరించకపోవడం వల్ల వైదొలగడం మాకు బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్, వి శ్రీనివాసరావు,గుత్తుల శ్రీను, శేఖర్ బాబు,యాకూబ్ పాషా, జై నరసింహ,ప్రవీణ్, వెంకటేశ్వర్లు,సాయిరాం, సంతోష్,రాజశేఖర్,శ్రీను,ఎన్ సుధాకర్,రాజనర్స్,పి రవి,టి శంకర్,రఘు,బాలకృష్ణ, డి ప్రేమ్ కుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు....

# యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి..





**- జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 12 (నిజం చెపుతాం)ఉమ్మడి జిల్లా స్థాయి యువజన ఉత్సవ్ కార్యక్రమం ప్రారంభం.రానున్న కాలమంతా యువకులదేనని యువకులు సంస్కారవంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.బుధవారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి "యువ ఉత్సవ్-2025" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ భవితవ్యం యువత చేతుల్లో ఉందని యువకులు తమకు ఆసక్తి గల రంగాన్ని ఎంచుకొని అందులో గొప్పగా రాణించాలని సూచించారు.ఎక్కడా లేని యువశక్తి మనదేశంలో ఉందని వారు సరైన మార్గం ఎంచుకుంటే ప్రపంచంలో మనకు తిరుగులేదని ఆయన పేర్కొన్నారు.అంతేగాక తల్లిదండ్రులను,గురువులను,సాటివారిని గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవాలనిఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైన్స్-మేళాను ఎస్పీ నిశితంగా పరిశీలించారు.చక్కటి ఎగ్జిబిట్స్ ను తయారు చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం యువ ఉత్సవ్‌లో భాగంగా 15-29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులకు నిర్వహించిన కవిత్వం,చిత్రలేఖనం, సైన్స్-మేళా మరియు ఉపన్యాసం వంటి వివిధ రకాల పోటీలలో పాల్గొని ప్రతిభా కనబరిచిన వారికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ కోటనాయక్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనువాస్ ,డివైఎస్‌వో సుదీర్ రెడ్డిరెడ్‌క్రాస్ సొసైటీ రాజేందర్ , తెలుగు అధ్యాపకుడు ఎజ్జు మల్లయ్య నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు అరవింద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్నెహ్రూ యువకేంద్రః ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాజేందర్‌గౌడ్ అనిల్‌కుమార్ గౌడ్, తదితరులతో పాటు జిల్లాలోని వివిధ పాఠశాలల, కళశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలించిన అల్లాడి నరసింహారావు కృషి ఇచ్చిన మాట నిలుపుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



మార్చి 12 (నిజం చెపుతాం న్యూస్): వైరా నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో కరెంటు సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన గురించి విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ,డిఈ,ఏఈ మరియు సిబ్బంది స్థలాన్ని పరిశీలించి విధివిధానాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు వందనపు సత్యనారాయణ,అల్లాడి లింగారావు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, చిమట పుల్లయ్య,చావ క్రిష్టయ్య,ఓర్సు కృష్ణ, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల హక్కుల సాధన కోసం పోరాడదాం...

**- గనవేని మల్లేష్ యాదవ్**



జగిత్యాల జిల్లా మార్చి 12(నిజం చెపుతా%శీ%)అత్యధిక జనాభా ఉన్న కులాలలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు జనాభా దామాషా ప్రకారం యాదవులకు న్యాయంగా దక్కాల్సిన ప్రాధాన్యత దక్కడం లేదని,యాదవ హక్కులు సాధించుకునే వరకు అందరం ఏకమై పోరాడదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..రాయికల్ మండలం అయోధ్య-ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా యాదవుల సమస్యల పరిష్కారం, సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం యాదవ హక్కుల సాధన గురించి చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు..అనంతరం అయోధ్య ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 50 మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదవనేని రాజలింగం మండల ఇంచార్జిలు గంగవేణి కొమురయ్య యాదవ్ తాలూక రాజేష్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్..ఈ కార్యక్రమంలో..యాదవ సంఘ సభ్యులు..ఒర్రె మల్లేశం యాదవ్, కాసవేణి మహేష్ యాదవ్, తాలూకా రాజేశం యాదవ్, గంగన్న యాదవ్, భూపతి రాజేందర్ యాదవ్, ఒర్రె రమేష్ యాదవ్, దుగ్గిళ్ల కుమార్ యాదవ్, సుమలత యాదవ్, జల యాదవ్, నర్సు యాదవ్, జమున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాల కు.. త్రాగునీరు సరఫరా చేయాలి..




**- సి పి ఐ( ఎం) మండల కమిటీ**

చర్ల మార్చి 12 (నిజం న్యూస్ ) మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలకు వేసవి దృశ్య ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటిని సమృద్ధిగా అందించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ మంగళవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కె.ఈదయ్య కు వినతి పత్రం అందజేచారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడు తూ మండు వేసవిలో మండల పరిధిలో ఉన్న వలస గ్రామాలతో పాటు పలు గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది అధిక ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి చేతిపంపులు మొరాయించడంతో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇప్పటికే మండలంలో చాలా చోట్ల తాగునీటి సమస్యలతో ఆదివాసీలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. వేసవికాలంలో తీసుకోవలసిన ప్రణాళికలు సంబంధిత అధికారులను సమన్వయ పరుచుకొని సత్వరమే తాగునీటి సమస్యల మీద నివేదికలు ఉన్నతాధికారులకు పంపాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో ప్రణాళికలు ఇప్పటికే రూపొందించామని , బోరు బావులు మరమ్మతులకు చర్యలు చేపడుతున్నామని, మరొకమారు ఈరోజు జరిగే కార్యదర్శుల సమావేశంలో తాగునీటిపై చర్చ జరిపి ముందు ముందు తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపడతానని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క, బందెల చంటి ,దొడ్డి హరినాగ వర్మ, కాంతయ్య నాయకులు సాంబ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 12(నిజం చెపుతాం)జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సి బి ఎఫ్ నిధులతో నిర్మిస్తున్న ఆరు అదనపు తరగతి గదులు, బాలికల పాఠశాలలో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మిస్తున్న రెండు తరగతి గదులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి జెడ్పిహెచ్ఎస్ లో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మిస్తున్న రెండు మరుగుదొడ్లను కూడా నిలాఖరులోపు పూర్తి చేయాలన్నారు.జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవిందు నాయక్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈలు నరేష్, కార్తీక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మణుగూరుకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**
**- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా**
**- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్..**
**-త్వరలో భూమిపూజ చేయనున్న ఎమ్మెల్యే.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మణుగూరు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు 200 కోట్ల రూపాయలతో సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం కొరకు ఏర్పాటు చేయటానికి అనుమతి లభించిందని, ఈ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లతో నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు వసతులతో కూడిన అధునాతన టెక్నాలజీతో విద్యాబోధన ఉంటుందని, అన్ని వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలకు ఈ పాఠశాలలో అనుమతి ఉ ంటుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యా బోధన సౌకర్యం విద్యార్థులకు ఉంటుందని, అన్ని వసతులతో కూడిన విద్యార్థులకు హాస్టల్, విద్యను బోధించే విధంగా ఉ పాధ్యాయులందరికీ వసతులతో కూడిన వసతి గృహాలు నిర్మిస్తామని, ఈ ఇంటిగ్రేడ్ పాఠశాలలో సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన టెక్నాలజీ ల్యాబ్స్ కంప్యూటర్స్ తదితర సంబంధిత అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాల నిర్మాణం జరుగుతుందని, ప్రపంచంతో పోటీపడే విధంగా విద్య అందించే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని, విద్యలో ప్రపంచంలోనే టాప్ వన్ లో నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయమని, మన నియోజకవర్గంలో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం అన్ని వర్గాలకు శుభసూచకమని, నాకు ఎంతో ఆనందంగా ఉందని, దీనికంటే ముందు అమ్మ ఆదర్శ పాఠశాలకు 1100 కోట్లు వెచ్చించి అన్ని సౌకర్యాలు కల్పించామని, తరగతి గదుల్లో కలర్స్ తో కూడిన బొమ్మలు టాయిలెట్స్, తాగడానికి డ్రింకింగ్ వాటర్ తదితర మౌలిక వసతులతో కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి ది అని ఆయన తెలిపారు. ఇంకా ఈ నియోజకవర్గంలో ఏమి అవసరమో అన్నింటిని తీసుకొచ్చే బాధ్యత నా మీద ఉందని, సీతారామ ప్రాజెక్టు ద్వారా బూర్గంపాడు మండలంలో దొమ్మల వాగు చెరువు కింద వెయ్యి ఎకరాలకి మోటార్ల ద్వారా నీరందించిన ఘనత మంత్రి తుమ్మల ద్వారా నాకు దక్కిందని, ఈ సీతారామ ప్రాజెక్టు వల్ల దుర్గంపాడు మండలంలో రెండో పంట 1000 ఎకరాల ఆయకట్టును కాపాడిన తృప్తి నాకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సీతారాం ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు నీరు అందించే విషయం పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియపరచి అశ్వాపురం మొండికుంట గ్రామాలకు సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీర్నాక్ నవీన్, టౌన్ ప్రెసిడెంట్ శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మండల మహాసభ జయప్రదం చేయండి.

### - ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల



బోనకల్: మార్చి 11.నిజం చెపుతా%శీ%: ఈ నెల 13న గోవిందాపురం (ఎల్) గ్రామంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య ప్రాంగణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం 3వ మండల మహాసభ జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు కోరారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐకేఎస్ మండల మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల మాట్లాడుతూ...దేశంలో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ కాలం పాటు ఎన్నో పోరాటాలు చేసిన సంఘం ఏఐకెఎస్ మాత్రమేనన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు వ్యవసాయం పై చిన్నచూపుతో ఉన్నారని, వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లుకు కట్ట పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావునా దేశవ్యాప్తంగా స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని ఏఐకేఎస్ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల అనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందాపురం (ఎల్) లో జరిగే మహాసభలో పెద్ద ఎత్తున రైతులు ప్రతినిధులుగా పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పారుపల్లి నరసింహారావు ఏలూరు పూర్ణచంద్రరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి...

- మార్చి 15లోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చెయ్యాలి..
- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫారం పాండ్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి..
- రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలి..
- ఇందిరమ్మ ఇండ్ల ఎల్ -1 జాబితాను శనివారం లోగా పూర్తి చేయాలి..
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉపాధి హామీ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అతను విద్యాచందన తో కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ వారిగా పని దినాలు చేపడుతున్న పనులు, ఆస్తి పన్ను వసూలు పురోగతి, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లాలోని తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం గల పనులు పై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫారం పాండ్స్, ఫీడర్ ఛానల్ పనులు, రోడ్డు ఫార్మేషన్,ట్రెంచ్ వర్కులు, బౌండరీలు తదితర పనులకు సంబంధించి అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబలైజేషన్ ఎక్కువగా ఉండాలని, వారికి పని దినాలు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఫారం పాండ్స్ కచ్చితంగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో బోరు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాల జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం పౌండ్స్ తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, పందిరి సాగు, చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం కోసం, ఆనంద కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రతి రైతు కచ్చితంగా ఫారం పౌండ్ లు ఏర్పాటు చేయవలసిందే అని ఆయన స్పష్టం చేశారు. మార్చి 31 వ తారీకు లోపల ఉపాధి హామీ పనులన్నీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో ప్రయోగాత్మకంగా గ్రామాల అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేలా, రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఒకచోట ఇంకుడు గుంతలు తవ్వకాలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీటిని ఉపాధి హామీ పథకంలో కాకుండా గ్రామాల్లోని అందరి సమన్వయంతో నిర్వహించాలని దానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రహదారుల పక్కన ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపట్టిన నిర్మాణాలు అన్నింటి నీ జల సంచేయ్ జన్ భగీదారి ప్రోగ్రాంలో అప్లోడ్ చేయాలని, దాని ద్వారా దేశంలోని జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణాల్లో మొదటి నిలిచేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 15 తేదీలోగా జిల్లాలోని అన్ని ఆస్తి పన్నుల బకాయిలు 100% వసూలు చేయాలని పంచాయతీ సెక్రటరీలను కలెక్టర్ ఆదేశించారు. మార్చి 15 తరువాత ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి వివరాలను ఫ్లెక్సీల ద్వారా గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని, లేదా ఇంటిముందు డప్పులు వాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్నులు ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో పెండింగ్లో ఉన్న ధరణి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో సమస్యలను సత్వరమే పరిష్కరించి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎల్ వన్ జాబితాను శనివారంలోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు , మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నలిని, డి ఎల్ పి ఓ సుధీర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులను పునః ప్రారంభించాలి




### - ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో మండల అధ్యక్షులు సోలం హరి శంకర్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయినా మణుగూరు మండలంలో గల ఆదివాసీ మహిళ సొసైటీ ఇసుక ర్యాంప లను తక్షణమే పునః ప్రారంభించాలని .ఆదివాసీ ప్రజల ఉపాధిని దెబ్బకొట్టేందుకు ఇసుక ర్యాంప్ లను నిలిపి ప్రజా పాలకులు రైజింగ్ కాంట్రాక్టర్లతో బేరసారాలకు తెరలేపారని ఆరోపించారు.నిజంగా ఆదివాసీ సమాజాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఆలోచన ప్రజా పాలకులకు ఉంటే రైజింగ్ కాంట్రాక్టర్ విధానం లేకుండా ప్రతి గిరిజన మహిళ సొసైటీ ఇసుక ర్యాంప్ కు ముందస్తుగా ఆర్థిక పెట్టిబడి నిధులు ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అమ్మ పెట్టదు అడుక్కతీననివ్వదు అనే విధంగా గా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సరళి తయారైందని విమర్శించారు.ఇసుక అక్రమాలు కట్టడి అంటూ తెలంగాణ ప్రభుత్వం డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొకొని ఆదివాసీ మహిళల అభివృద్ధి కి సహకరించే విధంగా గిరిజన మహిళా ఇసుక సొసైటీలను పునః ప్రారంభించిక పోతే మా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ద్వారా ఉద్యమం చెప్పడతాము అని ఇందుములంగా హెచ్చరించడం జరిగింది .ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మడి రమేష్, మండల కార్యదర్శులు కంగాల ప్రవీణ్, గోగ్గేలా కోటి, గణిబోయిన రాము, మడకం ప్రవీణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ తలుపులు పగలగొట్టి, న్యూసెన్స్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు, రిమాండ్




తంగళ్లపల్లి, మార్చి 12, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అయిన ఎండి సమీర్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు. నిన్న అనగా తేదీ:-11.03.2025 రోజున రాత్రి 10 గంటల సమయంలో సారాంపల్లి గ్రామానికి చెందిన బుర్ర వికాస్ %ూ/శీ% శ్రీనివాస్ అను వ్యక్తి అనుమతి లేకుండా సారంపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ లోకి ప్రవేశించి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి, ఆఫీస్ రూమ్ లో మద్యం సేవిస్తూ వీరంగం సృష్టించినాడని దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసి విచారణ అనంతరం అట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా గౌరవ సిరిసిల్ల కోర్టు నేరస్తునికి జ్యూడిషియల్ రిమాండ్ విధిస్తూ కరీంనగర్ జైలుకు పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపినారు.

# వరుస చోరీలకు గురవుతున్న బోరు మోటర్లను కేసులు చేదించిన మణుగూరు పోలీసులు

### - నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన
### - సీఐ సతీష్ కుమార్ ఎస్ఐ ప్రసాద్ సిబ్బంది వీరా, రామారావు షమీములను అభినందించినడి.ఎస్.పి రవీందర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గత 15 రోజులుగా ముత్యాలమ్మ నగర్ మరియు మద్దులగూడెం, వాగు మల్లారం పరిసర ప్రాంతాల్లో కొత్తగా నిర్మితమవుతున్న ఇండ్లలో అక్కడ వేసిన బోర్ల నుండి మోటాలను కొంతమంది వ్యక్తులు దొంగిలించడం జరిగింది. మొదటగా వాగు మల్లారంలోని సతీష్ అనే యజమాని ఇంటి వద్ద నుంచి ఒక బోరు మోటర్ ను దొంగిలించగా అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. అదేవిధంగా మరొక మూడు ఇండ్లలో కూడా ఇదేవిధంగా బోరు మోటర్లు చోరీకి గురి కావడం జరిగింది. వీటిపై ఎస్సై ప్రసాద్ మరియు కానిస్టేబుల్ వీర రామారావు షమీం ఒక ప్రత్యేక బృందం ఏర్పడి సీసీ కెమెరాలు మరియు కాల్ డేటా రికార్డ్ ఆధారంగా నిందితుల కోసం కాలిస్తుండగా ఉదయం నిందితులు నలుగురు వ్యక్తులు రెండు బండ్లపై మోటార్లతో అమ్మడానికి వెళ్తుండగా రాజుపేట క్రాస్ రోడ్ వద్ద వారిని పట్టుకోవడం జరిగింది. నిందితులను విచారించగా మణుగూరు లోని ముత్యాలమ్మ నగర్ వాగు మల్లారం మరియు మద్దలగూడెం వారు గత 15 రోజులుగా ఒక ముఠాగా ఏర్పడి ఉదయం పూట కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లను ఎంచుకొని అక్కడ బోరు మోటర్ ఉన్నవా లేవా నిర్ధారించుకొని రాత్రిపూట వీరంతా కూడా అక్కడికి వెళ్లి ఈ నలుగురు వ్యక్తులు అటు మోటార్ పైపును బయటికి తీసి పైపు కోసేసి మోటార్నీ దొంగలించుకుని వెళ్లేవారు. తర్వాత ఇట్టి మోటలను బయ్యారం వారి మంగపేట గ్రామాల్లో ఎవరికైనా అవసరం ఉన్నది అని తెలుసుకుని తక్కువ ధరలో వాటిని అమ్మేవారు.

### నిందితుల వివరాలు..

1. రాయల. రాజు తండ్రి పేరు: చంద్రశేఖర్, వయస్సు: 38 కులం: మున్నూరు కాపు వృత్తి: ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నివాసం: లంక మల్లారం, మణుగూరు.2. 2.పుట్ట. సందీప్ తండ్రి పేరు: వీరయ్య లేటు వయసు: 28 కులం: పద్మశాలి వృత్తి: డ్రైవర్ నివాసం: వాగు మల్లారం, మణుగూరు.3. 3. పోలోజు నరసింహాచారి తండ్రి పేరు చందర్రావు వయసు 38 కులం విశ్వబ్రాహ్మణ వృత్తి కార్పెంటర్ నివాసం వాగు మల్లారం మణుగూరు.4. 4. పొదుగు, దయాకర్ తండ్రి పేరు: వెంకటేశ్వర్లు వయసు:22 కులం: పద్మశాలి వృత్తి: సుతారీ మేస్త్రి నివాసం: వాగుమల్లారం, మణుగూరు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ సతీష్ కుమార్ మరియు ఎస్ఐ ప్రసాద్ సిబ్బంది వీరా, రామారావు షమీములను డిఎస్పి రవీందర్ రెడ్డి అభినందించడం జరిగింది.





## జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు అపక సతీష్ని ఘనంగా సన్మానం

### - మణుగూరు నేతాజీ వాకర్స్ టీమ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు మార్చి12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ కి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు లో మార్చి 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎం ఏ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థాయిలో నిలిచి కాంస్య పతకం గెలిపొందడం జరిగింది.మణుగూరు కి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 23 న అపక సతీష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని బెంగుళూరు వెళ్ళడానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతతో మణుగూరు వచ్చి వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్ అధినేత ఎన్ .విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అపక సతీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని,ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి,మన జిల్లాకు,మన రాష్టానికి,దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సబ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్,జొన్నలగడ్డ వెంకటేశ్వరావు,శంకర్ రెడ్డి,వాగబోయిన నాగేశ్వరరావు,శంకర్,వంగా సంతోష్,కాంపాటి ప్రసాద్,కొరిమిల్ల శ్రీనివాస్,కనుకు రమేష్,ఆర్,సుమన్,రామిరెడ్డి,అలవాల రాంబాబు,అమర కిరణ్,కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సమన్వయకర్తలుగా హసన్ మియా మరియు సైదులు యాదవ్ నియామకం



హుజూర్ నగర్ మార్చి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ నియోకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్తలుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన షేక్ హసన్ మియా మరియు సైదులు యాదవ్ లను ఎంపిక చేసినట్లు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన సమన్వయకర్తలు హసన్ మియా మరియు సైదులు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ సమన్వయకర్తలుగా తమ నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మేకల సతీష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 మార్చి 2014న పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆద్వర్యంలో జనసేన పార్టి ఎన్నో ప్రజా పోరాటాలు చేసినందుకు ప్రజల మద్దతుతో 100% సక్సెస్ సాధించి చరిత్ర సృష్టించిదని అన్నారు. అందుకే ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయోత్సవ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సభకు హుజూర్ నగర్ నుండి కార్యకర్తలు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలియని లింకులు ఓపెన్ చేయొద్దు



**- ఎఫ్ఎల్సి జగదీష్**

నేరేడుచర్ల,మార్చి 12 :నిజం చెపుతాం న్యూస్:ఆఫర్ల పేరుతో ఆన్లైన్లో వచ్చే తెలియని లింక్లని ఓపెన్ చేసి మోసపోవద్దని ఎఫ్ ఎల్ సి జగదీష్,రాజశేఖర్ రెడ్డి సూచించారు. నేరేడు చర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో డిజిటల్ లావాదేవిలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత లింక్లు కలిగి ఉన్న ఎస్ఎంఎస్, ఈమెయిల్ని వెంటనే డిలిట్ చేయాలన్నారు. ఆర్థిక వివరాల ధ్రువీకరణ కోరే వెబ్సైట్ను నిర్ధారించుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాలని లేదా బ్యాంకు సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దని సూచించారు. తెలియని లింక్లను క్లిక్ చేయడంతో మీ బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందన్నారు. డబ్బులు అడిగే అపరిచత వ్యక్తుల కాల్స్,ఈ మెయిల్లకి సమాధానం ఇవ్వొద్దన్నారు. పెద్ద మొత్తంలో రాబడుల ఆశ చూపేవారి వెబ్సైట్స్ యాప్ ల వివరాలని తనిఖీ చేసుకోవాలన్నారు. క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేసే సమయంలో స్క్రీన్పై పేరు సరి చూసుకోలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నేరేడుచర్ల శాఖ మేనేజర్ సిద్ధార్థ,ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,ఆఫీస్ అసిస్టెంట్ సైదులు,బ్యాంకు మిత్ర శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# “నమస్తే శేర్లింగంపల్లి” కార్యక్రమం - 17వ రోజు శివాజీ నగర్ గెజిటెడ్ ఆఫీసర్స్ పార్క్ పై సమీక్ష



శేరిలింగంపల్లి, మార్చ్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న “నమస్తే శేర్లింగంపల్లి” కార్యక్రమం 17వ రోజు సందర్భంగా, ఆఫీస్ పెట్ డివిజన్ లోని శివాజీ నగర్ గెజిటెడ్ ఆఫీసర్స్ పార్క్ ను జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, “ఒకప్పుడు ప్రజల వినోదానికి, ఆరోగ్య నడకకు ఉపయోగపడే ఈ పార్కు ఇప్పుడు పూర్తిగా చెత్తాచెదారంతో, మట్టికట్టలతో, చెట్లతో డంపింగ్ యార్డ్ గా మారిపోయింది. ప్రహరీ గోడలు కూలిపోవడం వల్ల పార్కు భూమి చాలా వరకూ కబ్జాకు గురయ్యే ప్రమాదంలో ఉంది. గతంలో ఈ భూమిపై కబ్జా కేసులు నడుస్తున్నప్పటికీ, అధికారులు పర్యవేక్షణ లేకుండా చేతులెత్తేయడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారింది,” అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు కూడా ఈ పార్క్ పునర్నిర్మాణం కోసం డిమాండ్ చేస్తూ, “పిల్లలు ఆడుకోవడానికి, వృద్ధులు నడవడానికి ఈ పార్క్ అవసరం. వేసవిలో మేము బయట తిరగడానికి ఈ స్థలం ఎంతో అవసరం” అని తెలియజేశారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తరఫున మా డిమాండ్. 1. శివాజీ నగర్ గెజిటెడ్ ఆఫీసర్స్ పార్క్ ను తక్షణమే శుభ్రపరచి, మళ్లీ ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి. 2. పార్క్ చుట్టూ ప్రహరీ గోడలను పునఃనిర్మాణం చేయాలి. 3. పార్క్ భూమిపై ఉన్న కబ్జా కేసులను వేగంగా పరిష్కరించి, భూమిని పరిరక్షించాలి. 4. పార్క్ లో వాకింగ్ ట్రాక్, ప్లే ఎరియా, లైటింగ్, బెంచులు, చెట్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలి. పబ్లిక్ సొమ్ముతో నిర్మించిన ఈ పార్కును ఇలా నిర్లక్ష్యం చేయడం బాధాకరం. జనసేన పార్టీ ప్రజల తరపున ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం వచ్చే వరకూ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు శేషవరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు గుడిసె కనకయ్య నాయుడు అడ్డాల భూలోకరావు వేముల వీరభద్ర అగరం సురేష్ నాయుడు వెన్నెల ఎన్నెల సాయి కృష్ణారావు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# పొలిశెట్టి గుట్టపై సమ్మక్క-సారక్క బద్దిపోశమ్మ దేవతల జాతర

**- తోలేం వంశీయులచే ఐదు రోజులపాటు ఘనంగా జాతర**

**- ముఖ్యఅతిథిగా ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ పినపాక మండలం ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ కి మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికిన దేవనగరం గ్రామం తోలెం వంశీయులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దేవనగరం గ్రామంలో పోలిశెట్టి గట్టు పై వెలసిన సమ్మక్క సారలమ్మ , బద్ది పోచమ్మ జాతర ఏర్పాట్లు ఘనంగా చేశారు. చుంచు రామకృష్ణ గత నాలుగు వందల సంవత్సరాలుగా నాలుగో తరం వారసులు తోలెం వంశీయులచే ఆనవాయితీగా పూజలు అందుకుంటున్న తల్లులను దర్శించుకొని పసుపు కుంకుమ, పట్టు వస్త్రాలు,గాజులు సమర్పించారు. ఈ సందర్భంగా చుంచు రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీలు ఈ దేశ మూలవాసులని ఆదివాసీలు అంటేనే సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరని , ఆదివాసీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, తెలంగాణ వ్యాప్తంగా జాతరల నిర్వహణ గురించి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు విషయం తెలియజేశామని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా కలిసి విన్నవిస్తామని జాతరలకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించాలని అలాగే పూజారులకు వడ్డెలకు తలపతులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని, తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కనుమరుగైపోకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, చాలా ప్రాంతాల్లో జాతర నిర్వహణ భారం అవటం వలన అనేక చోట్ల జాతరలు కనుమరుగైపోతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తోలం వంశీయులు శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 11 నుండి ఐదు రోజుల పాటు తోలెం వంశస్థుల ఆధ్వర్యంలో ఘనంగా జాతర జరుగుతుందని, మొదటి రోజు మంగళవారం మండమెలుగుట, బుధవారం గుట్టనుండి అమ్మవారిని గుడికి తెచ్చుట, గురువారం నిండు జాతర మరియు వనదేవతలు తల్లి దేవత గుడికి వచ్చుట, స్నానానికి వెళ్ళుట, శుక్రవారం అమ్మవార్ల మొక్కుబడులు చెల్లించుట, శనివారం తల్లి దేవతల గుడి నుండి గుట్టకు వెళుట కార్యక్రమాలు జరుగునని తెలిపారు. ఆ మహాతల్లులు అయిన దేవతలను దర్శించుకున్న వారికి కోరిన కోరికలు, సంతాన ప్రాప్తి, సర్వరోగ నివారణ మరియు గృహశాంతి, ఆయురారోగ్యాల కలిగి, తలిచిన పనులు నెరవేరునని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరబాల తోలెం నాగయ్య ,పూజారి తోలెం సత్యమ్మ, వడ్డే మద్దెల పటేల్ (సూరిబాబు),ఆలయ కమిటి, తలపతులు ,తోలెం రాంబాబు, శ్రీను, రవీందర్, జనార్ధన్ రావు, గోవర్ధన్ రావు, ఎడిల్ల ప్రసాద్ మనీ, సరిత, వాణి, అనూష, సునీషా, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ కార్యక్రమం



నెరేడుచెర్ల మార్చి 12 నిజం చెపుతాం న్యూస్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ముదుంబయ్ రామంజచారి గారి స్మారకార్థం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల సంఖ్య 52 మందికి పరీక్షకు సంబంధించిన కంపాస్ బాక్స్ పెన్నులు మొదలగు సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మరియు జిహెచ్ఎం బట్టు మధు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ కీర్తిశేషులు ముదుంబై రామాచారి గారి ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని వారి సతీమణి మంగతాయారు సహకారంతో సుమారుగా 10,000 రూపాయలతో కూడిన పరీక్ష సామాగ్రిని అందించినందుకు మంగతాయారు గారికి క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు కీర్తిశేషులు ముదుంబాయి రామానుజాచార్యులు గారు క్లబ్ తరఫున ప్రభుత్వ కళాశాలలో పేద పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి రాష్ట్రస్థాయిలో అమలుపరచుటకు స్ఫూర్తి అయినటువంటి రామాంజ చారు గారిని స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థుల్లో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులకు క్లబ్ అధ్యక్షులు నగదు బహుమతి అందిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ తక్కెళ్ళ నాగార్జున పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీల అభివృద్ధికై గ్రామ కమిటీలు: భార్గవ్ సైదులు

**- బోడలదిన్నె గ్రామ శాఖ అధ్యక్షులుగా కొత్తపల్లి జానయ్య.**



నెరేడుచెర్ల మార్చి 12 నిజం చెపుతాం న్యూస్:రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కల నాగరాజు ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి గారి సూచనల మేరకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీల అభివృద్ధికై ఈ గ్రామ కమిటీలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిధిలోని అన్ని గ్రామల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని బోడలదిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి జానయ్య మరియు ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి సైదులు ను నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్ సైదులు మరియు మండల ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండా వెంకన్న , మరియు ముకుందాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , చిల్లపల్లి మాజీ సర్పంచ్ కోడిద మనోజ్ , చిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చమ్మయ్య , ఇరుగు రవి , మాతంగి సైదులు , నన్నెపంగ శ్రీను ఇరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఏఎఫ్ మండల అధ్యక్షుడిగా మిడిసినమెట్ల సతీష్



నేరేడుచర్ల మార్చి 12 నిజం చెపుతాం న్యూస్:సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నేరేడుచర్ల మండలం అధ్యక్షులు గా మిడిసినమెట్ల సతీష్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి జానకిరామ్ సూచనల మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని, సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు

# కమ్మదానం నుంచి శేరిగూడ బిటి డబుల్ రోడ్డు పనులు ప్రారంభం



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 12 బీటీ డబుల్ రోడ్డు ప్రారంభం అయినందున షాద్ నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు లివీర్లపల్లి శంకర్ గారికి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాత్రి బాలరాజు గౌడ్ గారికి ఫరూక్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి గ్రామ పెద్దలు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపాడం జరిగింది, ఈ కార్యక్రమంలో,గంట్ల వెల్లి కరొళ్ల యాదయ్య, గంట్ల వెల్లి మాజీ డ్యూటీ సర్పంచ్ మూడవత్ భాస్కర్,మధురాపూర్ మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, బండి శ్రీనివాస్ ముదిరాజ్,గంట్ల వెల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి బాలరాజు, ఎంబడి అనిల్ కుమార్ యాదవ్, చారగొండ నరసింహులు, చారకొండా యాదయ్య, ఎర్రోళ్ల జంగయ్య, చారకొండా కృష్ణ, వసీమ్ అక్రమ్, హరికృష్ణ యాదవ్, సిరిగిరి ఆంజనేయులు, అబ్దుల్ సామీ, ఎడ్ల రమేష్, కావాలి శ్రీశైలం యాదవ్, కర్రోళ్ల మహేందర్, సాజిద్ తదితరులు పాలుగోన్నారు..

# మాస్టిన్ కులస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల

కోదాడ, మార్చి12 (నిజం చెపుతాం) ప్రతి జిల్లాలలో మండలాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఎయ్యాలి అని రాష్ట్ర అధ్యక్షులు నాగేల్లి నరసయ్య పిలుపుమేరకు రాష్ట్ర కార్యదర్శి ఇటికాల మధు , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దర్శనం రాములు ఈరోజు కోదాడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాల వేసి అదే విధంగా కుల ధ్రువీకరణ పత్రం మాస్టన్ సర్టిఫికెట్ను తాసిల్దార్ కార్యాలయం నుండి ఇవ్వాలని వారు ప్రధానమైన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ నుండి ట్రాక్టర్ మంజూరు చేయాలి చేతి వృత్తి పనులు చేసుకునే వారికి ప్రభుత్వ అనుసంధానమైన బ్యాంకు నుండి సబ్సిడీ ద్వారా ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం చొరవ తీసుకొని మా కులానికి మూడు ఎకరాల భూమిని ఇప్పించాలి అదేవిధంగా ఎస్టీలకు ఏ విధమైన పట్టాలు మంజూరు చేస్తుందో ప్రభుత్వం మాకు కూడా అదే విధంగా పట్టాలు మంజూరు చేయాలి అదేవిధంగా కొందరు చీపురు పని చేసుకునే వారి కి బ్యాడ్జీలు ఇప్పించాలి ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇప్పించాలి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ఎద్దు వ్యవసాయం లేని కుటుంబాలు మాస్టిన్ మాస్తి కుటుంబాలను ఆదుకోవాలి ఎస్సీ వర్గీకరణ భాగంగా మా కులానికి 2% రిజర్వేషన్ కేటాయించాలి ఆనాటి నుండి ఈనాటి వరకు చట్టసభలో అడుగుపెట్టని కుటుంబం ఉంది అంటే అది మా మాస్టీన్ మాస్తి కుటుంబాలు మాత్రమే అందుకని రాబోయే పంచాయితీ ఎన్నికల్లో మాకు రిజర్వేషన్ కోటాలలో జడ్పిటిసి ఎంపీటీసీ కేటాయించాలని కోరుకుంటున్నాం రాబోయే ఎన్నికల్లో 4 ఎమ్మెల్యే సీట్లు ఒక ఎంపీ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం గత పాలకులు ఎన్నో మాటలు చెప్పి మా ఓట్లు దండుకున్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశ పడుతున్నాము మా కులంలో ఎంతోమంది కళాకారులుగా స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ప్రయాణం చేస్తూనే ఉన్నాం కళాకారులుగా మమ్మల్ని గుర్తించలేకపోయారు గత పాలకులు మీరన్న గుర్తిస్తారని ఆశిస్తున్నాం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం పెద్ద మనసున్న ప్రభుత్వం పైన అడిగినవన్నీ ఈ ప్రభుత్వం చేస్తుందని మా కులస్తులందరం ఆశపడుతున్నాం ఈ కార్యక్రమంలో నాగిళ్ల వెంకటేశ్వరరావు కోదాడ టౌన్ అధ్యక్షులు, నాగిళ్ల గోపి రాష్ట్ర కార్యవర్గం, దర్శనం దావీదు కోదాడ టౌన్ ఉపాధ్యక్షులు, ఇటికాల నాగరాజు, నాగేళ్ల దానిలు, కోశాధికారి, నాగేళ్ల సతీష్, నాగేళ్ల లాజర్, ఇటికాల సువర్ణరాజ్, నాగేళ్ల చిరంజీవి, ఇటికాల యేసు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు,

## - హాజరైన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 12 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.డివిజన్ లోని లక్ష్మారెడ్డి కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో మేకల హనుమంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ అనల హనుమంత్ రెడ్డి,శామీర్పేట్ ధర్మ రెడ్డి శామీర్పేట్ యది రెడ్డి,స్వరూప,మేకల రజినీ,కె మంజుల,మేకల సుశీల మందుముల అంజి రెడ్డి ,మేకల వెంకట్ రెడ్డి,గోనె ప్రేమ్ సాగర్ , వెంకటయ్య గౌడ్,జగన్ మోహన్ రెడ్డి సల్ల మల్ల రెడ్డి,బొంగు రమేష్ లాలాపేట్ నర్సింహా రెడ్డి,నారాయణ గౌడ్,లింగ రెడ్డి ,మేకల దయాసాగర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,వీరేశం గుప్తా ,లక్ష్మి నర్సింహా పాల్గొన్నారు

# ఎల్ ఆర్ ఎస్ పై జిల్లా విద్య అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, మార్చి 12 (నిజం చెపుతాం). బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఓ, మున్సిపల్ కమిషనర్ జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీ పి ఓ. మరియు రాబో యే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా కోఆర్డినేటర్స్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.అన్ని మండలాల వారీగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్క పంచాయతీ లో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.పదవ తరగతి 2024-



25 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం

ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 2024-25 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధ తతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ కలెక్టర్ గారు సూచించిన 'పంచసూత్రాలను' పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో ,డిపిఓ మధన్ మోహన్, జిల్లా విద్యా అధికారి, రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిలకనగర్ ఉప్పల్ డివిజనుల బిఆర్ఎస్ -బిజెపి డివిజన్ లలో అధ్యక్ష పదవులు ఎప్పుడు?

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 12 (నిజం చెబుతాం) కార్యకర్తల ఎదురుచూపులు అధ్యక్ష పదవిపై ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత పార్టీ పటిష్టతకు అధ్యక్ష పదవిపై ఆరాటం కార్యకర్తలలో పట్టు సడలింపు ఇరు పార్టీల కార్యక్రమాలలో సరిగా పనిచేయలేని కార్యకర్తలు,నాయకులు సైతం వెనుక వరుసలో ఉప్పల్ చిలుక నగర్, డివిజన్లో బి జె పి బి ఆర్ ఎస్ పార్టీలకు డివిజన్ల అధ్యక్షులు పదవులకు ఎదురుచూపులు చూస్తున్న పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ను గుర్తించిఇరు పార్టీలు అధికారం చేతికించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి, అందులో భాగంగా ఇప్పటివరకు బిజెపి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష పదవులను ఏర్పాటు చేయలేకపోయాయి, కార్యకర్తలు నాయకులు పూర్తిస్థాయిలో నిచేయలేకపోతున్నారనేది వాస్తవం పదవి ఆశించే ఆశావహులు వారు వెంట ఉన్న కార్యకర్తలు నాయకులు మాకు పదవి వస్తుందో లేదో అనే ఉత్సాహంతో పనిచేయలేక పోతున్నాం అనేది పలు కార్యకర్తలు వాదన, దీనికి తోడు వర్గ పోరు, గత పది సంవత్సరాల నుండి దెనికి వెనకాడకుండా పార్టీ పటిష్టత కోసం పనిచేసి పలువురు నాయకులను గెలిపించి కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి ఏ కష్టం వచ్చినా కార్యకర్తకు నేనున్నానని ముందుకు నడిచిన నాయకులు సైతం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిచేయకపోవడం కార్యకర్తలకు సరి అయిన న్యాయం జరగడం లేదు అని వాపోతున్నారు, ముఖ్యంగా బీజేపీ పార్టీలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిపించి అత్యధిక ఓట్లు గెలుచుకున్న నాయకులకు సైతం పదవి దక్కకపోవడం గమనహరం, కార్యకర్తలు ఎందరో ఉన్నా నాయకత్వ లోపమే కారణమని కొందరి వాదన, టిఆర్ఎస్ పార్టీలోనూ ఎందరో నాయకులు పార్టీ పెద్దలను నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలు ప్రస్తుత పరిస్థితిని చూసి సరిగా పనిచేయలేక అవుతున్నారనేది వాస్తవం, పదవి ఆశించిన నాయకులు సైతం మమ్మల్ని నమ్ముకున్న కార్యకర్తలకు కూడా న్యాయం చేయలేకపోతున్నాం అనేది వారి వాదన పనులు చేసుకోవాలన్న అధికార పార్టీ నాయకులకె అధికారులు సైతం పనిచేస్తుంన్నారని వారి వాదన, ఇప్పటికైనా పార్టీలు గుర్తించి అధికారంలో ఉన్న పార్టీ పై ప్రజలలో ఉన్న తీవ్ర వ్యతిరేకతను గుర్తించి పార్టీ అధ్యక్ష పదవులను ఏర్పాటు చేస్తే కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేస్తారని పనిచేసే వారికి అధ్యక్ష పదవులు దక్కాలని ఏ కార్యక్రమాలకైనా పార్టీలకు కార్యకర్తలే ముఖ్యమని కార్యకర్తలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పార్టీలు బలహీన పడతాయని సరియైన కార్యకర్తలను నాయకులను గుర్తించి పార్టీలో ఉన్నత పదవులు ఇచ్చి పార్టీలను ముందుకు నడిచే విధంగా నాయకులు పార్టీ పెద్దలు ఇట్టి విషయాన్ని గ్రహించాలని ఇరు పార్టీల కార్యకర్తలు అంటున్నారు,

# "సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత"

- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



జగిత్యాల, మార్చి 12 (నిజం చెపుతాం )నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతలో భాగంగా జగిత్యాల లోని వివిధ మహిళా మరియు ఎస్సీ హాస్టళ్లకు 5 శుద్ధ జల తాగునీటి ఫిల్టర్స్ (వాటర్ డిస్పెన్సర్లు) అందజేసింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి శ్రీమతి అరుణ సవిత హాజరై, వాటర్ డిస్పెన్సర్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలోని పౌరులు వ్యక్తిగత అభివృద్ధే కాదు సామాజిక సేవలో మన వంతు కర్తవ్యం నిర్వహించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా మన జీవితానికి ఒక సార్ధకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీ రాజ్ కుమార్, ఎల్డీఎం రాం కుమార్, యూబీఐ వివిధ శాఖల మేనేజర్లు మరియు ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు.

# జోరుగా జొన్న సాగు.. సరైన నీరు అందక కొన్ని చోట్ల ఎండుతున్న జొన్న

## - గత ఏడాది కంటే 750 ఎకరాల విస్తీర్ణం లో ఎక్కువ గా సాగు పంటలో నీటి తడి ఎప్పుడు ఉంచుకోవాలని తెలుపుతున్న అధికారులు

తలమడుగు మర్చి 12 ( నిజం చెబుతాం) : మండలం లో యాసంగి పంటల సాగు చాలా ఆశాజనకంగా ఉంది. ప్రధాన ఆహార పంట గా జొన్న సాగు చేస్తున్నారు రైతులు ఈ ఏడాది వేసవి పంటలో జొన్న పంట విస్తీర్ణంలో అంచనాలకు మించి సాగవుతున్నాయి ఈ ఏడాది రబీ సీజన్లో దాదాపు అన్ని రకాల పంటలు లక్ష్యాలకు అనుగుణంగా సాగయ్యాయి. వాతావరణం ఆశాజనంగా ఉండటం, నీటి వనరులు అందుబాటులో ఉన్నందున సాగుకు ధోకా లేదని రైతులు వాపోతున్నారు తలమడుగు మండల కేంద్రం లో ఈ ఏడాది రబి సీజన్ లో జొన్న పంటదే పై చెయ్యి ఉంది శనగ, వేరు శనగ పంటలకు బదులుగా జొన్న పంట సాగు కె ప్రాధాన్యత ఇస్తున్నారు రైతులు ప్రస్తుతం జొన్నలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉండడం తో రైతులు అటు వైపే మొగ్గు చూపుతున్నారు ఈ ఏడాది మండలం లో మొత్తంగా 8600 ఎకరాలలో జొన్న పంట సాగు అయినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు ఇది గత ఏడాది జొన్న పంట తో పోలిస్తే 750 ఎకరాలలో జొన్న సాగు పెరిగింది దీని తర్వాత స్థానాల్లో శనగ, వేరుశనగ పంటలు పండిస్తున్నారు రైతులు ఇక్కడ భూములు జొన్న పంటకు అనుకూలంగా ఉండడం తో రైతులు జొన్నకే మొగ్గు చూపుతున్నారు ఇతర పంటల తో పోలిస్తే పెట్టుబడి కొంచెం తగ్గడం ఇక్కడ జొన్న పంటకు కలిసి వచ్చే అంశం గా మారింది నాణ్యమైన జొన్న విత్తనాలు వేస్తె దిగుబడికి ఢోకా ఉండదని జొన్న వేసిన రైతుల మాట, అయితే జొన్న విత్తిన కాలం నుండి సరైన సమయం లో నీరు అందించాలని సరిపడా నీరు లేకపోతే పంట ఎండి పోయే ప్రమాదం ఉంటుందని ఏ కొంచం ఆ జాగ్రత్త గా ఉన్న పంట చేతికి రాదని అలాగే విత్తనాం విత్తిన కాలం నుండి ఎపుగా పెరిగి కంకులు పుష్కలంగా సంపూర్ణంగా వచ్చే సమయం వరకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి ప్రస్తుతం ఎండ తీవ్రత పెరిగి నందు వల్ల జొన్న ఎండి పోయే ప్రమాదం కూడా ఉంది ఎప్పటికప్పుడు జొన్న పంటలో నీరు అందించాలి ఈ పంటకు నీరు ప్రధానమైనది ప్రస్తుతం పంట ఆశజానకంగా ఉంది ప్రభుత్వం మద్దత్తు ధర పెంచితే జొన్న రైతులకు ఇంకా మేలు జరుగుతుంది అని రైతులు వాపోతున్నారు


### వెంకట్ రెడ్డి. రైతు తలమడుగు...

ప్రస్తుతం 20 ఎకరాలల్లో జొన్న పంట సాగు చేస్తున్న ప్రస్తుతం పంట బాగుంది మరో కొన్ని రోజుల్లో చేతికి వచ్చే అవకాశం ఉంది అంచనా ప్రకారం ఈ ఏడాది ఎకరాకు 20 క్వింటల్ జొన్నలు వచ్చే అవకాశం ఉంది గత ఏడాది కంటే ఈ ఏడాది పంట పెట్టుబడి వ్యయం పెరిగింది అందువల్ల ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా పండిన పంటను ఎటువంటి షరతులు లేకుండా మద్దత్తు ధర పెంచి మద్దత్తు ధర తో కొనుగోలు చెయ్యాలి. మరి ముఖ్యం గా ఈ సంవత్సరం చాలా వరకు రైతులు కౌలుకు తీసుకోని పంట పండిస్తున్నారు వారిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారి కోసం ప్రత్యేక కార్యచరణ ను ప్రకటించి కౌలు రైతులను ఆదుకోవాలి



### ప్రమోద్ రెడ్డి. వ్యవసాయ అధికారి తలమడుగు..

జొన్న పంట వేసిన రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి ఈ పంటకు నీరే ప్రదానం ఎప్పుడు పంట తడిగా ఉండేలా చూసుకోవాలి ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల నీరు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. రైతులు తమ వివరాలను నమోదు ఆన్లైన్ ఉండేలా చూసుకోవాలి అన్ని రకాల సలహాలు సూచనలు రైతులకు ఇవ్వడానికి సిద్ధం గా ఉన్నాం అవసరం అయితే రైతులు మమల్ని సంప్రదించండి



# ప్రమాదం అంచున ఉన్నా... పట్టించుకునే వారే కరువు.



## - ఎస్సారెస్పీ కాలువకి వేసవికాలంలో మరమ్మత్తులు చేపించండి
## - అక్కడ ఉన్న 33/11 కెవి విద్యుత్ కంబ



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 12,(నిజం చెపుతాం) లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామం నుండి వెళ్తున్న ఎస్సారెస్పీ కాలువకి పెద్ద పెద్ద గండ్లు పడి ప్రమాదం అంచులో ఉన్నది. వర్షాకాలం లో పడిన వర్షపు నీరు అంతా ఈ చిన్న బ్రిడ్జి పై నుండి ఎగువన కురుస్తున్న వర్షం నీరు దీని ద్వారా ఆయా గొలుసు కట్టు చెరువులకు వెళ్లడం జరుగుతుంది. గత రెండు సంవత్సరాల కిందట నుండి ఆ బ్రిడ్జి కూలిపోగా ఆ వర్షపు నీరంతా ఎస్సారెస్పీ కాలువలో పడి వెళ్ళిపోతున్నాయి. అదేవిధంగా వద్యాల్ నుండి రాచాపూర్ సబ్ స్టేషన్ కి ఆ కాలువ గుండా 33/11 కేవీ విద్యుత్తు తీగలు రావడం జరిగింది. అక్కడ ఉన్న కంబ కూడా ప్రమాదం అంచులో ఉండి ఎప్పుడు పడిపోతుందో అని ఒకవేళ పడిపోతే అక్కడ ఉన్న నాలుగు ఐదు కంబలు విరిగిపడి విద్యుత్తు ప్రమాదాలు జరిగి సరఫరా నిలిచిపోవడం జరుగుతుందని మరియు ఈ మరమ్మత్తులు కూడా వేసవి కాలంలో చేపడితే వర్షాకాలం అనుగుణంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. ఆ కంబ చుట్టూ కనీసం మొరం మట్టి కూడా పోయించని పరిస్థితి నెలకొంది. అది కింద పడ్డాక మొరం మట్టి పోయిస్తారా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువన కురిసిన వర్షపు నీరు వెళ్లడానికి, మరియు అక్కడ ఉన్న దారి గతంలో కొట్టుకుపోగా సొంతగా ఆయా చుట్టుపక్కల రైతులు డబ్బులు జమ చేసి పైపులు వేయించి రోడ్డు పక్కనుండి వేయించు కున్నామని తెలిపారు. ఇప్పుడైనా పట్టించుకోండి సారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా ఉద్యోగాలు నియమిస్తూ... మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి.. ఖబర్దార్..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 12 (నిజం చెపుతాం)ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి హోదాలో నిండు శాసనసభ సాక్షిగా మాట్లాడుతూ... ఇంతకు ముందు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా ఆర్డినెన్సు తీసుకువచ్చి అయిన వర్గీకరణ అమలు చేస్తానని మాదిగలకు హామీ ఇచ్చి...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 మరియు తదితర పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ మరియు ఉప కులాల విద్యార్థి నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరిని/నమ్మకద్రోహన్ని నిరసిస్తూ...తక్షణమే పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "రిలే నిరాహార దీక్ష" ప్రారంభ తేది 12.03.2025, ఉదయం 11 గంటలకు, అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనికలెక్టర్ కార్యాలయం ఎదుట అసమర్ధ పాలకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి మాదిగల నోటికాడి కూడును మాలల ఒత్తిడికి తలకి దోచిపెడుతూ మాదిలకు తీరని ద్రోహం చేస్తున్నాడు.. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుట్టగతులు లేకుండా చేయడమే మాదిగల పంతంగా మారబోతది.. కావుఇకనైనానా ముఖ్యమంత్రి మేలుకొని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ప్రతి ఉద్యోగంలో మాదిగలకు వర్గీకరణ కోరుకునే దళితులకు న్యాయం చేసే విధంగా ముందుకు రాకపోతే కాంగ్రెస్ పార్టీ మీద మాదిగల యుద్ధం మొదలవుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.. ఈ నిరసన దీక్ష లో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, సందూరి వినయ్ సాగర్ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ,టౌన్ ప్రెసిడెంట్, మడిపల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండల అధ్యక్షులు తరుడి శంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, పెద్దింటి సూర్య ప్రసాద్ మాదిగ, భిక్కీ దేవదాస్, తరుడి అంజన్న, బత్తిని గంగయ్య, మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు..

